





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 193 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 20 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 193 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 20 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య

# కీలక ఒప్పందం...

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ

వివరాలు 2లో..

### బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది

- ఢిల్లీలో చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో సమావేశం
- ఏపీ అభివృద్ధిలో గేట్స్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్న చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీ పర్యటనలో భాగంగా టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగిందని వెల్లడించారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఏ విధంగా భాగస్వామ్యం కావొచ్చనే అంశంపై ఫలప్రదమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆరోగ్యం, విద్య,

వివరాలు 2లో..

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను

# ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాల యాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు–2025ను మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని

వివరాలు 2లో..

## వైసీపీకి బిగ్ షాక్:

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా..



పెన్ పవర్ డెస్క్:2024 ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీకి కీలక నేతలంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు రాజశేఖర్. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్సీలు పార్టీని వీడగా.. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న

వివరాలు 2లో..

## మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని

# కోరిన బొత్స

- వైసీపీకి మరో దెబ్బ
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా
- ఐదుకి పెరిగిన వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యాక వైసీపీ నుంచి వలసలు భారీగా కొనసాగుతున్నాయి. జగన్ నాయకత్వంలోని

వివరాలు 2లో..

## సునీతా విలియమ్స్...

# మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు

- సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమిపైకి సునీత, బుచ్ విల్మోర్
- వ్యోమగాములను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ట్వీట్
- వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి అని కొనియాడిన ప్రధాని




పెన్ పవర్ డెస్క్:సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చిన సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. పట్టుదల అంటే ఏంటో చూపించారని, ఎంతో మందికి స్ఫూర్తి అంటూ వ్యోమగాములను కొనియాడుతూ

వివరాలు 2లో..

## చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్



పెన్ పవర్ డెస్క్:పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతంగా ముగిసిన

వివరాలు 2లో..

## హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- పేదల నిర్మాణాలు మాత్రమే కూల్చితే లాభం లేదని వెల్లడి
- పెద్దల భవనాలు కూడా కూలిస్తేనే ప్రభుత్వ భూములు రక్షించినట్లు అన్న హైకోర్టు
- చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్న హైకోర్టు




పెన్ పవర్ డెస్క్: హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెద్దల భవనాలు కూల్చినప్పుడే ప్రభుత్వ భూములు రక్షించి నట్లు అవుతుందని హైకోర్టు వ్యాఖ్యానిం చింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కేవలం

వివరాలు 2లో..

## కెనడాను 'దరిద్రగొట్టు దేశం'గా అభివర్ణించిన ట్రంప్

- కెనడాపై మరోసారి ధ్వజమెత్తిన ట్రంప్
- కెనడాతో వేగలేమని వెల్లడి
- కెనడాకు ఏటా 200 బిలియన్ డాలర్లు ఇస్తున్నామని స్పష్టీకరణ
- అందుకే కెనడాను 51వ రాష్ట్రం అంటున్నామని వివరణ



పెన్ పవర్ డెస్క్: ట్రేడ్ వార్ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం "అత్యంత దరిద్రగొట్టు దేశాలలో ఒకటి" అని ఆయన అభివర్ణించారు. ఒక ఇంటర్వ్యూలో, ఇతర దేశాలతో పోలిస్తే కెనడా పట్ల ఎందుకు కఠినంగా ఉంటున్నారని ప్రశ్నించగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ప్రతి దేశంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధాలు కలిగి ఉంటానని, కానీ కెనడాతో వ్యవహరించడం చాలా కష్టమని,

వివరాలు 2లో..

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోటీసులు జారీ చేయడానికి సిద్ధమైంది. విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై ఆడిట్ శాఖ అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆమెకు నోటీసులు ఇవ్వాలని విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. వాహన అద్దె కింద తీసుకున్న నిధులను తిరిగి చెల్లించాలని రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. 2016 నుంచి 2024 మార్చి మధ్య కాలంలో సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో ఆమె 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

వివరాలు 2లో..

- విశ్వవిద్యాలయం నుంచి వాహన అద్దెకు నిధులు తీసుకోవడంపై ఆడిట్ శాఖ అభ్యంతరం
- వాహన అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం
- సీఎంవో అదనపు కార్యదర్శి హోదాలో రూ.61 లక్షలు తీసుకున్న స్మితా సబర్వాల్

## ఎడిటర్ వ్యూ

# అస్ట్రోనట్స్ సేఫ్ ల్యాండ్

**పూర్తిగా కోలుకోవడానికి 6 నెలల టైమ్**

వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్రూ-9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా టీ, యూట్యూబ్, జియోహాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు స్పేస్‌ఎక్స్ క్రూ-9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు.వ్యోమగాముల జీవితం ఓ సాహసం. అంతరిక్షంలోకి వెళ్లడమే ఓ సాహసం అయితే అక్కడ వాతావరణాన్ని తట్టుకుని నిలబడటం, తిరిగి భూమిపైకి వచ్చిన తర్వాత ఈ వాతావరణంలోకి మారే సమయంలో వారి జీవన గమనం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటుంది.అలాంటిది పలుమార్లు అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్ గతంలో చాలా సార్లు ఇలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారు. అయితే ఈసారి ఆమెకి మరో పెద్ద సవాల్ ఎదురైంది. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో అక్కడి వాతావరణానికి అలవాటు పడిన ఆమె రేపటి నుంచి భూమి వాతావరణానికి అడ్జస్ట్ కావాల్సి ఉంటుంది.వ్యోమగాములు శారీరకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు, మానసికంగా కూడా మరిన్ని సవాళ్లను వారు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ. స్పేస్ లో వారు ఉన్న ఆ కాస్త ప్లేస్ లోనే ఒంటరిగా జీవితం గడపాల్సి ఉంటుంది. అంతరిక్ష కేంద్రంలో మరో వ్యక్తి తోడు ఉన్నా కూడా ఇరుగు పొరుగుతో మాట్లాడినట్టు అక్కడ కబుర్లు, కాలక్షేపానికి చోటు ఉండదు. అందుకే నిరంతరం తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ తిరిగి భూమిపైకి వెళ్లే సమయం వరకు ఆరోగ్యంగా ఉంటూ సమయం కోసం వేచి చూస్తుంటారు వ్యోమగాములు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ కాబట్టి.. దానికి తగ్గట్టే వారి జీవన విధానం మారిపోతుంది. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల మానవ శరీరంలో కండరాలు ఇబ్బంది పడతాయి. వాస్తవంగా గురుత్వాకర్షణ శక్తి ఉంటే కండరాలకు పని ఉంటుంది. అది లేకపోవడం వల్ల కండరాలు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా ఈ స్థితి కండరాల క్షీణతకు దారి తీస్తుంది.అంతరిక్షంలో మానవ శరీరంలోని ఎముకలు తమ ద్రవ్యరాశిని 1 నుంచి 2 శాతం కోల్పోతాయి. ఆస్టియో పోరోసిస్ లాగా ఎముకలకు నష్టం జరుగుతుంది. ఎముకల సాంద్రత తగ్గుతుంది, వాటిల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత ఆ నష్టం నుంచి కోలుకోడానికి వారికి సరైన వ్యాయామం అవసరం. పూర్తిగా కోలుకోడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని అంచనా.అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చిన తర్వాత హృదయ స్పందనలు, రక్త సరఫరా వంటి వాటిల్లో కూడా సమతుల్యత లోపించే ప్రమాదం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత వ్యోమగాములకు తరతిరగడం వంటివి సహజం. దీన్ని నివారించేందుకు వారికి రోజుల తరబడి బెడ్ రెస్ట్ అవసరమని చెబుతుంటారు వైద్యులు. తిరిగి వారు సాధారణంగా నడవడం, ఇతర పనులు చేసుకోడానికి తగిన సమయం ఇస్తారు.అంతరిక్ష కేంద్రంలో రక్తంతోపాటు శరీరంలోని ఇతర ద్రవాల ప్రవాహం ఎక్కువగా తలవైపునకు ఉంటుంది. అందుకే వ్యోమగాములకు ముఖాల వాపు సహజ లక్షణం. వారు భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత రక్తపోటులో అసహజ మార్పులు కనిపించవచ్చు. వారు పడుకొని ఉంటే రక్తపోటు సాధారణ స్థాయిలో ఉంటుంది. నిలబడితే మాత్రం రక్తపోటు తక్కువగా ఉండే ప్రమాదం ఉంది.అంతరిక్ష కేంద్రంలో బ్యాక్టీరియా, వైరస్ లకు చోటు ఉండదు కాబట్టి శరీరంలో ఉండే రోగ నిరోధక వ్యవస్థ కూడా పూర్తిగా చప్పబడి ఉంటుంది. భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత దాని అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే అప్పటికే బలహీన పడిన రోగనిరోధక వ్యవస్థ తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడానికి, శరీరానికి రక్షణ కవచంలా ఉండటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అంతరిక్షంలో రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా శరీరం గురవుతుంది. భూమిపైకి తిరిగొచ్చిన తర్వాత ఆ ప్రభావం పూర్తిగా ఉండదు కాబట్టి దానికి తగినట్టు శరీరం సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.వ్యోమగాములకు దృష్టి సమస్యలు కూడా సహజం. అంతరిక్షంలో ఎక్కువరోజులు గడిపి భూమిపైకి వచ్చిన తర్వాత కంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవి దీర్ఘకాలికంగా వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్ వ్యోమగాముల్ని ఇబ్బంది పెడుతుంది.శారీరక సమస్యలు ఒక ఎత్తు అయితే, మానసిక సమస్యలు మరో ఎత్తు. అంతరిక్షంలో నెలల తరబడి ఒంటరిగా జీవనం సాగించిన వ్యోమగాములు, భూమిపైకి చేరుకోగానే రోజువారీ జీవితాన్ని గడిపేందుకు ఇబ్బంది పడతారు. ఈ సమయంలో వారికి మానసిక వైద్య నిపుణుల మద్దతు, కౌన్సెలింగ్ అవసరం. కుటుంబ సభ్యులు కూడా వారి మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి సహకరించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్ర ఒత్తిడి, నిరాశకు వ్యోమగాములు గురవుతారని అంచనా. ఆ ఒత్తిడిని కూడా వారు జయించాల్సి ఉంటుంది.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య

# కీలక ఒప్పందం...

- మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగ పడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసా యం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను

# ప్రోత్సహిస్తాం

- మొదటి పేజీ తరువాయి

కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# సునీతా విలియమ్స్... మీరు పట్టుదల అంటే ఏంటో చూపించారు

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "తిరిగి స్వాగతం క్రూ9. మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి పట్టుదల అంటే ఏమిటో మనకు చూపించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష అన్వేషణ అంటే మానవ సామర్థ్యాన్ని మించి సరిహద్దుల్ని దాటుకుని వెళ్లడం, కలల్ని నిజం చేసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. సునీత ఒక ఐకాన్. తన కెరీర్ అంతటా స్ఫూర్తిని ప్రదర్శించారు. వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి మేము చాలా గర్వపడుతున్నాం. కచ్చితత్వం, అభిరుచి, సాంకేతికత, పట్టుదల కలిస్తే ఏం జరుగుతుందో వారు చూపించారు"అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతంగా సాగింది

- మొదటి పేజీ తరువాయి

వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి కల్పన తదితర కీలక రంగాల్లో సేవలను మెరుగుపర్చడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఉన్న అవకాశాలను చర్చించామని చంద్రబాబు వివరించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 విజన్ ను సాకారం చేసేందుకు ఏపీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని... ఈ లక్ష్యాన్ని సాధించడంలో, ఏపీ ప్రజల సాధికారతను పెంచడంలో గేట్స్ ఫౌండేషన్ తో భాగస్వామ్యం

కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం తమ సమయం, ఆలోచనలు, మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్ కు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని... ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత శక్తిమంతంగా ఎదగడంతో పాటు, సామాన్యుల గొంతుకగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ సమైక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు.'జయకేతనం' బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన నాయకుడికి, జన సైనికులకు, వీర మహిళలకు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై కనిపించకపోయినా ఎంతో మంది కార్యకర్తలు ఈ వేడుక కోసం తెర వెనుక ఎంతో శ్రమించారని, వారి సహకారం వెలకట్టలేనిదని ఆయన అన్నారు.అంతేకాకుండా, ఈ వేడుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి సహకరించిన పోలీసు శాఖకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికార యంత్రాంగం, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సహకానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్,

తర శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, వాలంటీర్లకు, మీడియా సిబ్బందికి, జనసేన శతఘ్ని బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సాంస్కృతిక విభాగం, ఫుడ్ కమిటీ, స్టేజ్ డెకరేషన్ బృందం, పారిశుద్ధ్య సిబ్బందికి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్థలం ఇచ్చిన దాతలకు, పారిశుద్ధ్య సేవలు అందించిన సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి, తన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# వైసీపీకి బిగ్ షాక్: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా..

- మొదటి పేజీ తరువాయి

మర్రి రాజశేఖర్ బుధవారం ( మార్చి 19 ) పార్టీకి రాజీనామా చేశారు. రాజశేఖర్ రాజీనామాతో వైసీపీలో అసంతృప్తుల సంఖ్య ఐదుకు చేరింది. ఇప్పటికే ఎమ్మెల్సీలు పోతుల సునీత, కల్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణలు రాజీనామా చేయగా.. వీరి బాటలోనే మర్రి రాజశేఖర్ కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. మరి, వైసీపీకి రాజీనామా చేసిన రాజశేఖర్ ఏ పార్టీలో చేరతారన్నది వేచి చూడాలి.

## కెనడాను 'దరిద్రగొట్టు దేశం'గా అభివర్ణించిన ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

కెనడా పరమ చెత్త దేశాల్లో ఒకటిగా అనిపిస్తుందని విమర్శించారు. కెనడాను 51వ రాష్ట్రంగా ఎందుకు పేర్కొంటున్నదీ కూడా ట్రంప్ వివరించారు. కెనడాకు అమెరికా ఏటా 200 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తోందని స్పష్టం చేశారు. అందుకే కెనడాను కూడా రాష్ట్రం అంటున్నామని వెల్లడించారు. అయితే, కెనడా తమకేమీ అవసరం లేదని, వారి కలప, శక్తి వనరులు, ఆటోమొబైల్స్ కూడా అక్కర్లేదని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవల మార్క్ కార్నీ కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలపై కార్నీ స్పందిస్తూ, ట్రంప్ తన నోటి దురుసు వ్యాఖ్యలను ఆపితేనే చర్చలకు సిద్ధమని తేల్చి చెప్పారు.

# హైడ్రాపై మరోసారి తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

పేదల నిర్మాణాలను కూల్చితే ప్రయోజనం లేదని పేర్కొంది.మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దారు ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం దుర్గం చెరువు, మియాపూర్ చెరువులలోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచిదేనని, కానీ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హైకోర్టు పేర్కొంది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించింది.

# మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని కోరిన బొత్స

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ నుంచి తాజాగా మరో వికెట్ పడింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై శాసనమండలిలో విపక్షనేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు. రాజీనామా ఉపసంహరించుకోవాలని మర్రి రాజశేఖర్ ను కోరారు. అయితే మర్రి రాజశేఖర్... బొత్స విజ్ఞప్తికి స్పందించలేదని తెలుస్తోంది.వైసీపీకి ఇటీవల కాలంలో నలుగురు ఎమ్మెల్సీలు దూరమయ్యారు. ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో ఆ సంఖ్య ఐదుకి పెరిగింది. పోతుల సునీత, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణచక్రవర్తి, కర్రి పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేయడం తెలిసిందే. చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జిగా మాజీ మంత్రి విడదల రజనిని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. రజని నియామకం తర్వాత మర్రి రాజశేఖర్ వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

పెన్ పవర్
ప్రకాశం





# 33 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి

## – ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు కలెక్టర్ ఆదేశం

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 19

వారంతా రోజువారీ కూలీలు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఉపాధి కల్పిస్తామని ఆశ చూపారు కొందరు. అంతేకాదు.. వారి అమాయకత్వాన్ని అదునుగా చేసుకొని బానిసత్వంలో బంధించారు. అయినవారికి, ఉన్న ఊరికి దూరంగా దీనస్థితిలో కాలం వెళ్లదీస్తున్న వారికి విముక్తి కల్పించారు జిల్లా అధికారులు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో తక్షణమే స్పందించి స్వేచ్ఛాయుత వాతావరణంలోనికి తీసుకువచ్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిస్తూ బుధవారం కలెక్టరేట్లోని తన చాంబరులో రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపట్నం మండలంలోని ఆలూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలు చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లారు. వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని, వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణి, బాలింతలతోనూ బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగారు. ఈ ఏడు కుటుంబాల్లోని మొత్తం 33 మందికి విముక్తి కల్పించి ఒంగోలు తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రిలీఫ్ సర్టిఫికెట్లతో పాటు స్వీట్లు, దుస్తులు, ఇతర వంట సరుకులను అందించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడంతో పాటు జీవనోపాధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాధితుల్లోని ఆసక్తి, అర్హతను బట్టి తగిన శిక్షణ కూడా ఇప్పించాలని నిర్దేశించారు. అమానవీయ స్థితిలో ఉన్న తమకు స్వేచ్ఛ కల్పించిన జిల్లా కలెక్టరుకు;బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్.డీ.వో. లక్ష్మీ ప్రసన్న, డీ.ఎస్.వో. పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ డీ.ఎం. వరలక్ష్మి, తహసీల్దార్ మధు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్స్), శ్యామ్, పాషా, డేవిడ్ (ఐ.జె.ఎం.), ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకాశ్రయం ఏర్పాటు చేయండి

- కేంద్ర మంత్రికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతి
- అభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి
- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడి
- గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఏర్పాటుకు ముందడుగు: ఎమ్మెల్యే ఏలూరి
-కేంద్రమంత్రి సోనోవాల్ మంత్రి బిసి జనార్దన్, మారి టైం బోర్డ్ చైర్మన్
- దామచర్ల సత్య కు కృతజ్ఞతలు ఎమ్మెల్యే ఏలూరి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 19**

చినగంజాం మండలంలోని మోటుపల్లి – పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నౌకాశ్రయం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇప్పటికే కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కు లేఖలు రాశారు. చిన్నగంజాం తీర ప్రాంతం పోర్టు నిర్మాణానికి అనువుగా ఉంటుందని అన్ని సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కేంద్ర మంత్రిని స్వయంగా కలిసి ఏలూరి రాసిన లేఖను సైతం అందజేశారు. తాజాగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా విజ్ఞాన్ భవన్ లో జరిగిన 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ (ఎన్ఎస్ఏసీ) సమావేశంలో కేంద్రమంత్రికి గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ లేఖను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలంలోని మోటుపల్లి %--% పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరారు. ఈ పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకత అనుకూలత ఉందన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు, స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టు నౌకాశ్రయం,తయారీ భారీ యూనిట్ ఏర్పాటుకు ముందడుగు పడటం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే దీని ఆవశ్యకత పై కేంద్రమంత్రికి ఇప్పటికే లేఖ రాశామని పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటుకు కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిశ్రమతో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్చూరు నియోజకవర్గ దిక్సూచిగా మారుతుందన్నారు. వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు పలు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.



# అక్రమార్కులకు త్వరలోనే అరదండాలు

## – సిట్ టీంతో జిల్లా ఎస్పీ దామోదర్ సమీక్ష సమావేశం



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 19**

జిల్లాలో నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు,భూ అక్రమ, ఫోర్జరీకి సంబంధించిన 109 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు, చార్జి షీటు దాఖలు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, కేసుల సంబంధిత డాక్యుమెంట్స్, సీ.డీ ఫైల్స్ పలిశీలించి కేసుల సత్వర ఛేదింపుకు, పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు, మెళుకువలను తెలియజేశారు. ఒకే ప్రాంతానికి చెందిన పలు కేసులను ఇతర పోలీస్ అధికారులకు కేటాయించారు.

ఈ కేసుల్లో నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని సిట్ అధికారులకు సూచించారు. నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, మునిసిపల్, పంచాయతి రాజ్ శాఖలు, రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలని, ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతం చేసి నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని, పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## రైతులు మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకోవద్దు

## కందులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది -మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 19**

కందులు మద్దతు ధర క్వింటాకి 7550 /– రూపాయలు గా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. రైతులు ఎవరు మద్దతు ధర కంటే తక్కువ అమ్ముకోవద్దని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని పెదగోగులపల్లి మరియు కె.అగ్రహారం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలో సాగు చేసినటువంటి కంది పంట కోతలను పరిశీలించడం జరిగింది. అనంతరం రైతుల తోటి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతము కంది పంట కోత మరియు నూర్పిడి దశలో ఉందని ప్రభుత్వం కంది పంటకు మద్దతు ధర 7550 రూపాయలు క్వింటాకు ప్రకటించడం జరిగిందని రైతులు ఎవరు దళారులకు తక్కువకు అమ్ముకోవద్దని తెలియజేశారు. పెద్ద గోగులపల్లి గ్రామంలో ని రైతు సేవ కేంద్రం లో కందులు కొనుగోలు సెంటర్ ఓపెన్ చేసినట్లు తెలియజేశారు. ఈ కందులు కొనుగోలు ఏపీ మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో పిఏసిఎస్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు అయి ఉండవలెనని తెలియజేశారు. పంట నమోదు అయినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. రబీ సీజన్లో పంట నమోదు చేసుకున్నటువంటి రైతులు అందరూ తప్పనిసరిగా వివరాలన్నీ ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధ్రువీకరించవలెనని తెలియజేశారు పొలం ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను అని తెలిపారు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు కొన్ని రకాల పనిముట్లకు సబ్సిడీ పైన సీలింగ్ విధించడం జరిగిందని తెలియజేశారు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు గ్రామ ఉద్యానవన సహాయకుడు ఎ. వెంకటేశ్వర్లు గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు

## బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారుల సమావేశం



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 19**

బంగారు బాల్యం పై ఎంపీడీవో బ్రహ్మయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై , బాలల అక్రమ రవాణా పై , విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన,%ళి% నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సమావేశం లో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డాక్టర్ మురళి , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం , ఏపీఎం లక్ష్మీనారాయణ,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ , అంగన్వాడి కార్యకర్త తదితరులు హాజరైనారు .

## శాసన సభ్యుల క్రీడా పోటీల్లో షెటిల్ ఆడిన ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 19**

ఏ పి లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2025 లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలలో సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గోన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని షటిల్ ఆడి అందరిని అబ్బుర పరిచారు.

## పదవ తరగతి హిందీ పేపర్ పరీక్షకు 444 మంది విద్యార్థులు హాజరు

### రెండు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

### ప్రశాంతంగా ముగిసిన హిందీ పేపర్ పరీక్ష





**కొమరోలు పెన్ పవర్ మార్చి 19**

కొమరోలు లో ఏర్పాటుచేసిన3 పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో బుధవారం నిర్వహించిన హిందీ పేపర్ పరీక్షకు 444 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం కొమరోలు పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో హిందీ పరీక్ష కోసం 175 మంది విద్యార్థులను కేటాయించగా, వారిలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యాడని, మిగిలిన 174 మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాశారని ఆయన తెలిపారు. కొమరోలు లోని సర్వైట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 171మంది విద్యార్థులు కేటాయించగా, వారందరూ హిందీ పరీక్షకు హాజరై పరీక్ష రాశారన్నారు. ఇక నరేష్ రెడ్డి హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి వంద మంది విద్యార్థులు కేటాయించగా, వారిలో ఒక విద్యార్థి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యాడని ,మిగిలిన 99 మంది పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. బుధవారం నిర్వహించిన హిందీ పేపర్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారని, అలాగే పరీక్ష కేంద్రాల వెలుపల ఎస్సై నాగరాజు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. తాను కూడా మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించానని ఎంఈఓ 2 వెంకటరత్నం తెలిపారు.

## గిరిజనుల అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే

## టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు





**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 19**

చెంచుగిరిజనులను అభివృద్ధి పథంలో నడపటంలో, వారికి సంక్షేమ పథకాలు అందించడంలొ, తెలుగుదేశం పార్టి ముందుంటుందని, గిరిజనుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తారని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.బుదవారం బాబు జగ్జీవన్ రాం అంబేద్కర్ ఆడిటోరియంలో గిరిజనులకు పౌష్టికఆహారం,కిట్లను ఆయన పంపిణిచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుదేశం వ్యవస్దాపకులు ఎన్టీఆర్ హయాంలో చెంచు గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఐటిడిఏ ను స్దాపించారని, పక్కాగృహాలు నిర్మించారని,వారి జీవనోపాదికి వ్యవసాయ పనిముట్లను అందించారని అన్నారు. ప్రతి చెంచు గూడెంలలో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం చెంచులకు న్యాయంచేస్తుందని అన్నారు, వైసీపీ పాలనలో గిరిజనులకు పథకాలు అందించకుండా,వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని, ఐటిడిఏ ను నిర్వీర్యం చేసారని అన్నారు. ప్రతి గిరిజనులకు చంద్రబాబు ప్రభుత్వంలో మేలు జరిగేలా చేస్తామని,కూటమి ప్రభుత్వం వచ్చాకే గిరిజన గూడెలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో వెలుగులు నింపామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు ఎలక్ట్రిక్ టూల్ కిట్లు, గిరిజనులందరికి పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఓ వెంకట శివ ప్రసాద్ ,ఏపిఓ సురేష్ కుమార్ ,అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయించటం, వినియోగించడం చట్టరీత్యా నేరం

### ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ప్లాస్టిక్ కవర్లు విక్రయించాలి.

### కేవలం 40 మైక్రాన్ పరిమాణంతో ఉన్న వాటిని మాత్రమే విక్రయించాలి వినియోగించాలి.

### వినియోగదారులు మార్కెట్ కి వెళ్లే సమయంలో ఇంటి నుంచి వస్త్రం తో తయారుచేసిన సంచులను తీసుకెళ్లాలి.

### ప్లాస్టిక్ కవర్లు పర్యావరణానికి , పశు జంతువులు ఆరోగ్యాలకు హానికరం అనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలి.

### కొమరోలు మండల విస్తరణ అధికారి డి బ్రహ్మయ్య.



**కొమరోలు పెన్ పవర్ మార్చి 19.**

ప్లాస్టిక్ కవర్లు విక్రయించటం, వినియోగించడం చట్టరీత్యా నేరమని కొమరోలు మండలం విస్తరణ అధికారి కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య తెలిపారు. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను వాడకాన్ని నిషేధించిందని ,అందువల్ల దుకాణాదారులు ప్లాస్టిక్ కవర్లను విక్రయించరాదని, అంతేగాక వినియోగదారులు కూడా ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదని ఆయన చెప్పారు .కేవలం 40 మైక్రాన్ పరిమాణం గల ప్లాస్టిక్ కవర్లు మాత్రమే వినియోగించడానికి అనుకూలంగా ఉంటాయన్నారు. ప్లాస్టిక్ కవర్లు పర్యావరణానికి ,పశువులు, జంతువులు ఆరోగ్యానికి హానికరంగా మారాయని ఆయన చెప్పారు .ఆహార పదార్థాలతో తీసుకెళ్లిన ప్లాస్టిక్ కవర్లను వినియోగం తర్వాత చెత్తకుప్పలలో ,ఆరుబయట విసిరి వేయటం వలన జంతువులు పశువులు వాటిలోని ఆహార పదార్థాలతో పాటు ప్లాస్టిక్ కవర్లను కూడా మింగేస్తున్నాయని ,ప్లాస్టిక్ కవర్లు పశువులు జంతువులు జీర్ణాశయంలో జీర్ణం కాక వాటి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లుగా పరిశోధకులు గుర్తించారని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు శిధిలమై మట్టిలో కలిసిపోవడానికి దాదాపు 1000 సంవత్సరాలు పాటు పడుతుందని పరిశోధకులు నిర్ధారించినట్లుగా అని చెప్పారు .ఇక పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నివారణ కూడా ప్లాస్టిక్ కవర్లు అవరోధంగా మారినట్లుగా గుర్తించారని అన్నారు. అందువల్ల ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు, వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిందని, అందువలన వ్యాపారస్తులు కూడా ప్లాస్టిక్ కవర్లను విక్రయించవద్దని ఆయన సూచించారు. ప్రజలు మార్కెట్ కి వెళ్లే సమయంలో తమ వెంట నూలు తో తయారు చేసిన సంచులను తీసుకెళ్లాలని ఆయన కోరారు .ప్రభుత్వ నియమనిబంధనలు వ్యతిరేకంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వ్యాపారస్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని బ్రహ్మయ్య హెచ్చరించారు. ఇప్పటికే కొమరోలు పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల నిర్వాహకులకు ప్లాస్టిక్ నిషేధం పై వివరించి వివిధ రూపాలలో అవగాహన కల్పించామన్నారు. కావున వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను నిలిపివేసి పర్యావరణ పరిరక్షణకు, పశువులు, జంతువుల ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని బ్రహ్మయ్య వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్



పొదిలి, పెన్ పవర్ మార్చి 19

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు బుధవారం నాడు మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు రైతులకు వ్యవసాయ పనిముట్లు 50% అందిస్తుందని చెప్పారు అవసరమైన రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సంప్రదించాలని ఆయన సూచించారు కందు ల మద్దతు ధర బయట మార్కెట్లో 6,500 ఉందని, అయితే కొనుగోలు కేంద్రాల్లో కంది మద్దతు ధర 7550 రూపాయలు ఉందని ఆయన చెప్పారు మండలంలోని మాదాల వారి పాలెం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు రైతులు ఆ కేంద్రంలో కందులు విక్రయించుకోవాలని వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## నియోజకవర్గ పాస్టర్ల నెల వారి సహవాస కూడిక

**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 19**

పట్టణం లోఎన్ టీ వీ జి ఓ కాలనీ లో క్రీస్తు సంఘం బిల్డింగ్ నందు నియోజకవర్గ సువార్తికులు, పాస్టర్ల ఎగ్జిక్యూటివ్ బాడీ నెలవారి సహవాస కూడిక నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు రెవ. సన్నెపోగు సుందర్రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కూడికలో త్రిపురాంతకం మండల అధ్యక్షులు రెవ. బిషప్. డా.డగ్లస్ వాక్య సందేశం అందించరి, యూనియన్ కు సంబంధించిన సలహాలు, సూచనలు తెలిపిన వారిలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు రెవ. రావూరి ఆనందరావు, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ చాట్ల గంగయ్య, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ కొండెపోగు సామేలు, పుల్లచెరువు మండల అధ్యక్షులు పాస్టర్. వీరదాసు ఆశీర్వాదం, పాస్టర్ పరిమి కృపసత్యం, పాస్టర్ భవనాసి వెంకటయ్య, పెద్దారవీడు మండల పాస్టర్ దుగ్గెం కనకరాజు, ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రెసిడెంట్లు, సెక్రెటరీ, పాస్టర్లు, పాస్టర్ల నాయకులు పాల్గొన్నారు.





# మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కందులు కొనుగోలు - కలెక్టర్ వెల్లడి







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 19**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందులో భాగంగా జిల్లాలో కంది పంటను మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతోందని, జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్

ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి మర్రిపూడి మండలం, చిమట గ్రామంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములో ఏర్పాటు చేసిన కందులు సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుండి కందులు కొనుగోలు విధానాన్ని పరిశీలించి మార్క్ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 126 మెట్రిక్ టన్నుల కందులను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని, చిమట ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా ఈ నెల 18వ తేదీన 25 టన్నులు, ఈ రోజు ఇప్పటి వరకు 35 టన్నుల కందులును రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందని మార్క్ఫెడ్ జిఎం హరికృష్ణ, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లా డుతూ, ఎన్ని ఎకరాల్లో కంది పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కందిపప్పు కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా కందులును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మార్క్ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందులో భాగంగా జిల్లాలో పండించిన కందులు ఒక క్వింటా రూ.7,550/- లకు రైతుల నుండి మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోందని.. జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చిమట గ్రామస్తులు, గ్రామంలో నెలకొని వున్న త్రాగు నీటి సమస్యను, స్మశాన వాటిక సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి చిమట గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రదేశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కనిగిరి ఆర్ డి ఓ కేశవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, మార్క్ఫెడ్ జిఎం హరి కృష్ణ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎంకు కృతజ్ఞతలు



**పెన్ పవర్, కంభం మార్చి 19:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు పానుగంటి షాలేంరాజ్ .30 సంవత్సరాల ఎస్సి వర్గీకరణ ఉద్యమ ఫలాలను అందుకునే సమయం ఆసన్నమైందని 30 సంవత్సరాల ఎమ్మార్పిఎస్ ఉద్యమం కార్యకర్తల ప్రాణ త్యాగాలు నాయకుల త్యాగాలు వృధా కాలేదని డా.బి ఆర్ అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సహకారమైందని వారన్నారు. జటిలమైన సమస్యను సాహసంతో చాకచక్యంతో అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించిన నాయకులకు రెండు తెలుగు రాష్ట్రాల మాదిగలకు రుణపడి ఉంటారని వర్గీకరణ అంశంలో మాదిగల చిరకాల స్వప్నాన్ని సకారం చేసిన ఇరువురు ముఖ్యమంత్రులకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ పానుగంటి షాలెం రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. కంభం ,కందులాపురం సెంటర్లో మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు జిల్లాల వారిగా వర్గీకరించాలన్న నిర్ణయంతో మాదిగ లు మాదిగ ఉపకులాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని జిల్లాల వారిగా వర్గీకరణ కాకుండా రాష్ట్ర యూనిట్ గా వర్గీకరణ చేయాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలోశ్రీ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ను కలిసి రాష్ట్ర యూనిట్ పై చర్చించి ప్రభుత్వంతో చర్చించిన తర్వాత రాష్ట్ర యూనిట్ గా వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు బోడిచర్ల రాజు మాదిగ గోన మోహన్ రావు నేదరపల్లి జయరాజ్ భూదాల ఆనంద్ దుగ్గిపోగు నాగరాజు రానెమ్మ చాట్ల జాన్ బాబు రమేష్ టిటు దేవానంద్ వెంకటయ్య బాబ్జి రవి జార్జి శ్యామ్ వేణు వేషపోగు భరణి లక్ష్మణ్ కర్ర రాజరత్నం రవి సురేష్ తదితర ఎమ్మార్పిఎస్ నాయకులు మరియు ఎమ్మార్పిఎస్ అనుబంధ నాయకులు శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డాక్టర్ గౌస్ కు ఉత్తమ సామాజిక సేవా అవార్డు

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 19**

చంద్రశేఖరపురం మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు. హర్షం వ్యక్తం చేశారు ఇండియా ఐకాన్ అవార్డు 2025 ఎంపిక కోసం వరల్డ్ టాలెంట్ నెట్వర్క్ సంస్థ నిర్వహించిన సర్వేలో సమాజ సేవా దృక్పథం కలిగి సామాజిక సేవ చేస్తున్న డాక్టర్ షేక్ గౌస్ ను మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆ సంస్థ గౌస్ ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆ మేరకు వరల్డ్ టాలెంట్ నెట్వర్క్ సౌత్ ఆసియా గ్లోబల్ డైరెక్టర్ హెరాల్డ్ డి జాన్ నుంచి వాట్సాప్ ద్వారా గౌస్ కు సమాచారం అందించారు. ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపికైన డాక్టర్ షేక్ గౌస్ ను మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.

## ఈ-చలాన్ లపై అవగాహన కల్పించిన పోలీసులు





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 19:**

ట్రాఫిక్ నిబంధనలు, రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారికి గతంలో పోలీసులు వేసిన ఈ-చలాన్ లను, చాలావరకు వాహనదారులు కట్టకుండా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తూ, తమ వాహనాలను యథేచ్ఛగా తిప్పుతూ ఉండటంతో పెండింగ్ చలాన్ లను క్లియర్ చేసేందుకు ఎస్సై వెంకట్రావుతో కలసి సీఐ మంగరావు లు ప్రత్యేక తనీకీలు చేపట్టి, వారికి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన గుడ్లూరులో ప్రధాన కూడలితో పాటు పలుచోట్ల సీఐ, ఎస్సై లు తమ సిబ్బందితో కలసి వాహనాలను బుధవారం తనికీ చేశారు. ఈ- చలాన్ లు పెండింగ్ లో ఉన్న వాహనాలను గుర్తించి, వారు చాలానాలు త్వరితగతిన చెల్లించేలా, ఈ- చలాన్ లు పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా వాహన చోదకులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు సాధారణ తనికీలు కూడా నిర్వహించారు. చట్ట విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలను, సరియైన ధ్రువపత్రాలు లేని, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి వారికి జరిమానాలు విధించారు. సీ.ఐ మంగారవు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరిస్తూ, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలాగే రోడ్లపై తోటి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేసేవిధంగా ర్యాష్ డ్రైవింగ్ కు పాల్పడినా, ఇతరులకు అసౌకర్యం కలిగేలా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా అలాంటి వారిపై ఎలాంటి రాజీ లేకుండా జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

## ధాన్యాన్ని నిలవలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి భాస్కర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి19**

గిద్దలూరు మండలం నరవ గ్రామం లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ "ధాన్యం నిల్వ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు " గురించి వివరించారు. మనదేశంలో పండించిన ఆహార ధాన్యాలలో సుమారు 10 శాతం నిల్వలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన నష్టపోతున్నారని. రైతులు నిలువ చేసిన ధాన్యాన్ని ముఖ్యంగా క్రిమి కీటకాలు ఆశించి నష్టపరుస్తున్నాయన్నారు. ఆహార ధాన్యాన్ని నిలవ చేసినప్పుడు ముక్కుపురుగు, తొట్టు పురుగు, పుచ్చు పురుగు మొదలైనవి ఆశించి నష్ట పరుస్తాయన్నారు రైతులు ఆహార ధాన్యాన్ని నిలవ చేసేటప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నూర్చిన ధాన్యంలో 17 - 18శాతం తేమ ఉంటుంది వీటిని అలాగే నిల్వ ఉంచితే ముక్కు వాసన వస్తుందని రంగు మారి తర్వాత పురుగు పడుతుందని. అందువల్ల ధాన్యాన్ని 10- 12 శాతం తేమ ఉండే వరకు ఆరబెట్టి నిలువ బెట్టుకోవాలన్నారు. గోదాములలో గోడలకు, నేల మీద పగుళ్లు, రంధ్రాలు ఉంటే సిమెంట్ తో పూడ్చి వేయాలని. ధాన్యం నందు దుమ్ము, దూళి లేకుండా చేయాలన్నారు. ధాన్యం నిలవకు ఉపయోగించు గోన సంచులు కొత్తవి అయి ఉండాలని చిరుగులు, పురుగులు లేనివై ఉండాలన్నారు.ధాన్యాన్ని బస్తాలలో నిలువ చేయనప్పుడు గోడలకు దూరంగా ఎత్తైన బలెల్లపై నిలవ చేయాలి. వేప గింజల పొడిని ఉపయోగించి వరి, శనగలు,కందులు మొదలగు వాటిని కీటకాల బారి నుండి రక్షించుకోవచ్చునన్నారు.ఒక పాలు వేపగింజల పొడిని 100 పాళ్ళ ధాన్యాన్ని కలపాలని. వేపగింజలు కాకుండా మిరియాలు, పుదీనా ఆకు, కొత్తిమీర ఆకులు పొడి, యూకలిప్టస్ ఆకులు పొడిని వాడొచ్చనన్నారు, అల్యూమినియం ఫాస్పైట్ బిళ్ళలు గాలిలోని తేమను పీల్చుకొని అమ్మోనియం, కార్బన్ డయాక్సైడ్ , ఫాస్పిన్ వాయువులను విడుదల చేస్తాయి. ఫాస్పిన్ వాయువు చాలా ప్రమాదకరమైనదన్నారు. ఒక టన్ను ధాన్యానికి ఒకటి లేదా రెండు బిళ్ళలు సరిపోతాయని, ఈ విధంగా ధాన్యం నిలవలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి కళ్యాణి, భవాని , రైతులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో



## యువకునికి తీవ్రగాయాలు

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 19:**

మండల కేంద్రమైన గుడ్లూరు సచివాలయం-2 సమీపంలో రెండు వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో చేవూరి చిరంజీవి అనే యువకునికి తీవ్రగాయాలు తగిలిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం మాలకొండరాయునిపాలెం కు చెందిన యువకుడు గుడ్లూరు ఎం.ఎస్.ఆర్ గిరిజన కాలనీకి చెందిన అమ్మాయిని కొంతకాలం క్రితం వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం తనని భార్య గర్భవతిగా ఉండి పుట్టింటికి రావడంతో ఆమెను చూసేందుకు గుడ్లూరు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో గుడ్లూరు నుండి రాజుపాలెం స్కూటీపై వెళుతున్న మహిళ , చిరంజీవి ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో, చిరంజీవి బైక్ పై నుండి కిందపడి ముఖంపై తీవ్ర గాయాలు తగిలాయి. వెంటనే అతనిని కందుకూరులో ఉన్న ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. అక్కడి నుండి డాక్టర్ సూచన మేరకు ఒంగోలు వైద్యశాలకు తరలించగా, అక్కడ చికిత్సకు అధిక మొత్తం ఖర్చు అవుతుందని వారు తెలుపతుండటంతో, వాటిని భరించే స్తోమత లేక తిరికి కందుకూరు తీసుకువచ్చి చికిత్స చేయిస్తున్నామని బాధిత తరుపువారు తెలిపారు. ఈ ప్రమాదంపై బాధితులు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు విచారణ చేపట్టారు.

## సాదినేని నిఖిల్ చౌదరికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**కందుకూరు పెన్ పవర్ మార్చి 19**

పట్టణానికి చెందిన ప్రొఫెసర్ సాదినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిఖిల్ చౌదరి కి విద్యపై ఉన్న ఆసక్తితో దేశవ్యాప్తంగా లక్షల మంది పోటీదారులు అధిగమించి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో ఆల్ ఇండియాలో 1 వ ర్యాంక్ సాధించటం అద్భుతమైన విషయమని అన్నారు. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

## నేడు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ముస్లిం లకు ఇఫ్తార్ విందు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 19**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు అల్లాహ్ కృప కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్ టి ఆర్ భవనంలో ఈరోజు సాయంత్రం గం'5.30లకు ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు. ముస్లిం సోదరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ సాయంత్రం ఐదున్నర గంటలకు స్థానిక తెలుగుదేశం కార్యాలయానికి విచ్చేసి ఆత్మీయ ఇఫ్తార్ విందును స్వీకరించవలసిందిగా దామచర్ల జనార్దన్ రావు కోరారు.

## మహిళా మనోబలానికి మచ్చుతునక సునీతా విలియమ్స్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 19**

తొమ్మిది రోజుల ప్రయాణం కోసమని వెళ్ళి, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండి నేడు అవనికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ మహిళాలోకానికి స్ఫూర్తి అంటూ ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లో ఉన్న మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళాభ్యుదయ సమితి, న ర సం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుణ స్పందించారు. మహిళాశక్తిని లోకానికి చాటిన ఈ సంఘటన ప్రపంచ మహిళలందరికీ గర్వకారణమని ఆమె అన్నారు. న ర సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ సముద్ర ఉపరితలం మీద భూమికి చేరుకున్న ఆమెను అభినందించడానికా అన్నట్లుగా చుట్టూ పదుల సంఖ్యలో చేరుకున్న డాల్ఫిన్ లను సోషల్ మీడియాలో చూడటం సంతోషం కలిగించిన దృశ్యంగా ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె ఆగమనాన్ని స్వాగతించి అందరూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మారేపల్లి సూర్యకుమారి, నాళం నరసమ్మ ,బీరం అరుణ, గుంటూరు శ్రీదేవి,మలాన్ భాను,సి.హెచ్.కనకదుర్గ,పి.ల నాగేంద్రమ్మ, మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## డి.ఆర్.ఎన్.ఎస్ కళాశాలలో ఉచిత మెడికల్ క్యాంపు.





**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

చిలకలూరిపేట : స్థానిక డి.ఆర్ ఎం.ఎస్.సి.వి.ఎస్ కళాశాల లో తల సేమియా డే కేర్,విష్ణు డెంటల్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విష్ణు డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ బి రాజశేఖర్,తల సేమియా నీడ్స్ అధినేత బి.సాంబిరెడ్డి పాల్గొని క్యాంపు ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు 120 మందికి పైగా ఉచిత పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి ఉదయ ప్రకాష్,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది హాస్పటల్ సిబ్బంది బాబు,కోమలి పాల్గొన్నారు .

# పొదిలి చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను వెంటనే చేపట్టాలి - సిపిఎం నేత రమేష్





**పొదిలి, పెన్ పవర్ మార్చి 19**

పొదిలి పట్టణంలోని పెద్ద చెరువు ను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా రూపొందించే పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ పరిధిలో సుమారు 40 వేల మందికి పైగా నివసిస్తున్నారని ఆయన చెప్పారు జిల్లాకు నడి కోడలి ప్రాంతమైన పొదిలి పట్టణం వేగవంతంగా విస్తరిస్తుందని, అందువల్ల ప్రతి ఏటా వేసవిలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు వేసవికాలంలో ప్రజలు ముఖ్యంగా పేద వర్గాలు త్రాగునీటి కోసం రాత్రుళ్ళు కూడా జాగారం చేయాల్సిన దుస్థితి నెలకొని ఉందని రమేష్ చెప్పారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 114 కోట్ల వ్యయంతో పొదిలి పెద్ద చెరువు ను దర్శి వద్దగల సాగర్ కాలువ నుండి నీటిని తరలించి ఇంటింటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేసేలా పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు ఆ పథకం పరిపాలన ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపించడం కూడా జరిగిందని రమేష్ చెప్పారు తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో పాత పథకాన్ని పక్కనపెట్టి 54 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త పథకాన్ని ఆమోదించి 20 24 ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించారని రమేష్ చెప్పారు ఇందుకోసం 11 కోట్ల రూపాయలు పనులు జరిగినప్పటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు అర్ధంతరంగా ఆగిపోయాయని రమేష్ చెప్పారు వైసీపీ ప్రభుత్వంలో కేవలం ఓట్ల కోసం మాత్రమే సమ్మర్ స్టోరీ ట్యాంక్ పనులు హడావుడిగా ప్రారంభించారు తప్ప, వాటి పట్ల పాలకు లకు చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా పొదిలి పెద్ద చెరువు ను సాగర్ జలాలతో నింపే పనులు చేపడతామని ప్రజా ప్రతినిధులు చెప్పడమే తప్ప, ఆ పథకం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని రమేష్ ఆక్షేపించారు ఇందువల్ల దర్శి రోడ్డు లో సమ్మర్ స్టోరీ ట్యాంక్ పనుల కోసం తీసుకుని వచ్చిన నీటి సరఫరా గొట్టాలు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా పడి ఉన్నాయని రమేష్ తీవ్రంగా విమర్శించారు పొదిలి ప్రజల దాహార్తి తీర్చడమే తమ ప్రధాన కర్తవ్యం అని గొప్పలు చెప్పిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాల అయినప్పటికీ, ఇప్పటివరకు ఆ పథకం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరమని రమేష్ విమర్శించారు ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి , వెంటనే పొదిలి పెద్ద చెరువును సాగర్ జలాలతో నింపే పనులను చేపట్టాలని, పొదిలి ప్రాంతంలో నీటి సమస్య లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి

### ఐద్వా మండల మహాసభ డిమాండ్






**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 19:**

ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి, ఎస్కే మస్తాన్ బీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం గుడ్లూరు మండల కేంద్రంలో జరిగిన అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండలమహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహాసభకు మహిళా సంఘం సీనియర్ నేత సుంకర విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు టి శివకుమారి, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.మస్తాన్ బి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్కే మోన్వర్ సుల్తానా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు, అనేక రూపాల్లో వివక్షతకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై మానభంగాలు, అత్యాచారం , హత్యలు జరుగుతున్నాయని, వీరికి న్యాయం చేయటంలో, రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం, మహిళల కోసం అనేక వాగ్దానాలు చేసిందని, ఉచితంగా బస్సు సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు 1500, ఉచిత గ్యాస్, ఇస్తామని చెప్పింది. కానీ ఏ ఒక్క పదం అమలు కాలేదని, అనేకమంది గిరిజన మహిళలు మాకు గ్యాస్ డబ్బులు పడలేదని బాధపడుతున్నారని తెలిపారన్నారు. గుడ్లూరు మండలంలో గిరిజన మహిళలు, ఇళ్ల స్థలాలు లేక, ఆధార్ కార్డు రేషన్ కార్డు, ఓట్లు లేక ఇబ్బంది పడుతున్నారని దీని కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం పూనుకోవాలని అధికారులను కోరారు. గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని, స్వయం ఉపాధి కోసం ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా మహాసభ డిమాండ్ చేసింది. అనంతరం 25 మందితో మండల కమిటీ ఏర్పడింది. అధ్యక్షులుగా మల్లవరపు లావణ్య, కార్యదర్శిగా కొట్టే ప్రసన్న, కోశాధికారిగా సుంకర విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా పొట్లూరి లావణ్య, కోటమ్మ, నేలటూరి రమణమ్మ, సహాయ కార్యదర్శిగా, గుత్తి జ్యోతి, కొమరగిరి తులసి, మంగళగిరి కొమరగిరి అనూష ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, డివైఎఫ్ఐ కార్యదర్శి గుత్తి మల్లికార్జున, సిఐటియు నాయకులు కొప్పోలు నారాయణ తదితరులు మహాసభకు సహకారం అందించారు.

## వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా





MARRI RAJASEKHAR
Member of the Legislative Council

Respected Sir,

I hereby tender my resignation of my seat in the house with effect from 19-3-2025

Yours faithfully
MARRI RAJASEKHAR 19/3/25
Member of the Legislative Council

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఇప్పటికే వైసీపీకి నలుగురు ఎమ్మెల్సీలు(పోతుల సునీత, కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ) రాజీనామా చేశారు. రాజశేఖర్ 2004లో చిలకలూరిపేటలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ వైసీపీని స్థాపించాక ఆ పార్టీలో జాయిన్ అయ్యారు.

## త్రిపురాంతకం మండలం పరిధిలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది

**త్రిపురాంతకం పెన్ పవర్ మార్చి 19**

త్రిపురాంతకం సర్కిల్ పరిధిలోని త్రిపురాంతకం దొనకొండ కురిచేడు మండల ప్రజలకు విజ్ఞప్తి సర్కిల్ పరిధిలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నది సీఐ అస్సాన్ తెలిపారు.ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు చేయదలచిన వారు ముందస్తుగా పర్మిషన్ తీసుకుని అటువంటి కార్యక్రమాలు చేసుకోవలెను లేనియెడల పోలీసు వారు తీసుకొను చర్యలకు బాధ్యులు కాగలరు .



### బీసీల సంక్షేమం అభివృద్ధి

# తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

### నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్



**బెల్లంకొండ మార్చి 19 పెన్ పవర్**

రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతి కోసం ఏ ముఖ్యమంత్రి కృషి చేయని విధంగా నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తూ బీసీల ఆత్మబంధువుగా మారారని నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంకొండ మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ సంఘాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం బీసీలను నమ్మించి నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఆదరణ పథకాన్ని నిలిపివేసి చేతి వృత్తిదారులను కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ-3 పథకాన్ని బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలను కేటాయించడంతో పాటు, రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం 47 వేల కోట్లు కేటాయించడం హర్షనియమన్నారు. నాయిబ్రహ్మణుల సెలున్ పాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కేటాయించారన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా నాయి బ్రహ్మణులకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీనిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవుల బర్తీలో బీసీ అయిన కృష్ణయ్య ను రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్గా అవకాశం కల్పించారని, అదేవిదంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా విజయానందును, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా శ్యామలరావును, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించి బీసీలకు అత్యున్నత గౌరవాన్ని కల్పించారని తెలిపారు. అంతే కాకుండా బీసీల రక్షణ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ నాయిబ్రాహ్మణులు పుల్లలచెరువు శ్రీనివాసరావు, కుందుర్తి ఏడుకొండలు, రంగయ్య, జగ్గయ్య, చిరంజీ శ్రీనివాసరావు, రాము, పుల్లలచెరువు వెంకటేశ్వర్లు, గోపి, చంద్రశేఖర్, సాంబయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ చేసిన టౌన్ అధ్యక్షుడు కటికల-బాలకృష్ణ

**పెన్ పవర్ కారంపూడి మార్చి 19**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులను కారంపూడి టౌన్ అధ్యక్షుడు కటికల. బాలకృష్ణ నేతృత్వంలో బుధవారం వారి వీధిలో కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కటికల. బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో టీడీపీ కార్యకర్తకు రెండు లక్షల ఉండే భీమా ఇప్పుడు 5 లక్షలకు వర్తిస్తుందన్నారు. సాధారణంగా మరణిస్తే.. రెండు లక్షల వరకు బీమా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. పట్టణంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న



ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తీసుకోవాల్సిందిగా కటికల. బాలకృష్ణ కోరారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బ్యాంకర్ల జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 19:**

వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జోవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్యసేవలోని విధాన లోపాలు, క్షేత్రస్థాయిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

### చిలకలూరిపేటలో వందపడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేయాలి : పుల్లారావు



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవలో భాగంగా వీలైనన్ని వ్యాధులకు చికిత్సతో కూడిన మెరుగైన వైద్యసేవల్ని రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, అయినప్పటికీ అనారోగ్య సమస్యలతో బాధపడేవారు సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం కోరడంపై వైద్యారోగ్య శాఖ ఆలోచన చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర వైద్యరంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మాజీమంత్రి మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద వీలైనన్ని ఎక్కువ వ్యాధుల్ని చేర్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో చికిత్సవిధానంలో తలెత్తే సమస్యలవల్లగానీ, కొన్ని వ్యాధుల్ని జాబితాలో చేర్చకపోవడం వల్లగానీ, ఆసుపత్రుల్లో అదనంగా డబ్బులు అడగడం వల్లగానీ, ఇప్పటికీ ప్రజలు ఎక్కువగా సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం కావాలని అడుగుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స చేయించుకోవడానికి వెళ్లే రోగులకు, ఎలాంటి ఆరోగ్యసమస్యకైనా పూర్తిస్థాయిలో రూపాయి ఖర్చులేకుండా నాణ్యమైన వైద్యసేవలు అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రుల్లో తమకు ఎదురయ్యే సమస్యలపై రోగుల్ని సంప్రదించి, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. అలానే గుండె, కిడ్నీ ఇతర ప్రధాన అవయవాల శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలకు అందించే సేవలకు కొన్ని ఆసుపత్రులు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయని, ఈ సమస్యపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ప్రాణభయంతో ప్రజలు ఆసుపత్రులు అడిగినంత డబ్బు కడుతున్నా కొన్ని ఆసుపత్రుల్లో ప్రజలకు సంతృప్తికరమైన వైద్యసేవలు అందకపోవడం బాధాకరమని పుల్లారావు తెలిపారు. మిగిలిన పనులు పూర్తిచేసి వందపడకల ఆసుపత్రిని అందుబాటులోకి తేవాలి.. చిలకలూరిపేటలో 2014-19 మధ్య నాబార్డ్ నిధులతో 100పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని పుల్లారావు తెలిపారు. ఆ ఆసుపత్రి నిర్మాణపనుల్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఇంకా 25శాతం పనులు జరగాల్సి ఉందని, ప్రభుత్వం తక్షణమే నిర్మాణంపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి కోరారు. ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి, అవసరమైన వైద్యపరికరాలు...సిబ్బందిని కేటాయించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవల్ని అందుబాటులోకి తీసుకురావాలని మాజీమంత్రి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

# అడిగొప్పుల లెదర్ పార్క్ భూములను వై సి పి నాయకులకు కట్టబెట్టిన జగన్

### లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు..

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అడిగొప్పుల గ్రామంలోని లెదర్ పార్కును, లిడ్ క్యాప్ భూములను చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు బుధవారం పరిశీలించారు. తరువాత విలేకరులతో మాట్లాడారు. 2003లో చర్మకారుల జీవన విధానాన్ని మెరుగుపరచడం కోసం చంద్రబాబు నాయుడు గారు ఆలోచించి 34 ఎకరాల 63 సెంట్లు భూమిని కేటాయించడం జరిగిందన్నారు.2004లో పల్నాడు ప్రాంతంలో ఉన్న చర్మకారులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం కోసం శిక్షణ కేంద్రాన్ని నిర్మించి, కోట్ల రూపాయల విలువచేసే మిషనరినీ ఏర్పాటు చేసి వేలాది మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత తన అనుయాయులకు లిడ్ క్యాప్ భూములను కట్టబెట్టాలని చూశాదాని ఆయన ఆరోపించారు.దానిలో భాగంగానే జగనన్న లే అవుట్ల పేరుతో 15 ఎకరాలు ఇవ్వగా.. మరో 4 ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారనీ మాణిక్యాల రావు పేర్కొన్నారు.చర్మ పరిశ్రమ అభివృద్ధి కోసం చంద్రబాబు గారు కేటాయించిన భూములను జగన్ తన అనుయాయులకు, బినామీ పేర్లకు కేటాయించడం పట్ల ఆనాడు ఉద్యమించిన మమ్మల్ని జగన్ అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టడం జరిగిందనీ చెప్పారు. లిడ్ క్యాప్ చైర్మన్ హోదాలో అడిగొప్పులలోని లిడ్ క్యాప్ స్థలాన్ని పరిశీలించగా అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకపోగా ప్రాజెక్ట్ ను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారనీ పిల్లి మాణిక్యాల రావు పేర్కొన్నారు.నిజమైన పేదలు ఎవరైనా ఉంటే వారికి అన్యాయం జరగకుండానే భూమిని పరిరక్షించాలని ఆదేశించడం జరిగింది.ఈ ప్రాంతంలో ఉన్న చర్మకారుల జీవనం మెరుగుపరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తెలిపారు..





# మిర్చికి క్వింటాకు 21 వేలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించాలి

### - రాష్ట్ర కౌలు రైతుల సంఘం కార్యదర్శి జమలయ్య



**పెన్ పవర్ , మార్చి 19, అద్దంకి**

క్వింటా మిర్చికి 21వేలు మద్దతు ధర ప్రకటించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలే కౌలురైతులను నుంచి నేరుగా మిర్చిని కొనుగోలు చేయాలిని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. క్వింటా మిర్చికి 21వేలు మద్దతు ధర ప్రకటించి నేరుగా కౌలు రైతుల నుంచే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధి బృందం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు , కొమ్మాలపాడు,ఏల్చూరు తదితర గ్రామాల్లో పర్యటించి మిర్చి పొలాలను,కల్లోని మిర్చిని పరిశీలించి మిర్చి ధరల గురించి రైతులను,కౌలురైతులను వివరాలను తెలుసుకున్నారు. ఒక ఎకరంలో మిర్చి పంట పండించడానికి సుమారు 2,52,500 రూపాయలు పైన అవుతుందని సంతమాగులూరు అడ్డరోడ్డు గ్రామానికి చెందిన కౌలురైతులు చెల్లుబోయిన హనుమంతరావు, అందంకి నాగేశ్వరరావు,రామకృష్ణ, కొమ్మలపాడు చెందిన ఎస్ కె .ఖాదర్ భాషా తదితరులు తెలిపారు . ఎకరానికి 50 వేలు రూపాయలు ముందస్తుగా కౌలు చెల్లించాలని తెలిపారు . మిరపనారుకు 22,500రూపాయలు ఖర్చు అవుతుందన్నారు.ఎరువులు, పురుగు మందులకు సుమారు 80 వేలు పైగా ఖర్చువుతుందన్నారు.దుక్కికి 40వేలు, కూలీలకు 40వేలు,మొత్తం పెట్టుబడికి వడ్డీ .20వేలు పైబడి చెల్లించాలన్నారు.నకిలీ మిరపనారు, కల్తీ పురుగుమందులు, నాణ్యతలేని ఎరువులు మరియు పర్యావరణంలో వచ్చిన మార్పుల వల్ల వైరస్ తెగుళ్ళు వల్ల పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుందని అని తెలిపారు. ఎకరానికి 20 క్వింటాలు రావాల్సి ఉండగా కేవలం 12 క్వింటాల లోపే దిగుబడి వస్తుందన్నారు.వచ్చిన పంటకు కూడా నాణ్యత లేదని కళ్ళాల్లో ఉన్న క్వింటా మిర్చిని 9వెలు నుంచి 10వేలకు మించి అడగడం లేదన్నారు.దీని వల్ల కనీసం ఖర్చులు కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు మార్కెట్లో క్వింటాలకు 1000లు రవాణా చార్జీలు అవుతున్నాయన్నారు.మార్కెట్లో వివిధ రకాల పేరులతో క్వింటాలకు 450రూపాయలు చొప్పున వసూళ్లు చేస్తున్నారని, ఒక వేళ తీసుకు వెళ్లిన వెంటనే కొనుగోలు చేయకపోవడం వల్ల ఎక్కువ ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ భాదలను వివరించారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ క్వింటాలు మిర్చి పండించడానికి 21వేలు పైగా ఖర్చు అవుతుందని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర 11781లు ప్రకటించడం దుర్మార్గమన్నారు. గత మూడు నెలల నుంచి కాలయాపన చేస్తూ ఒక్క క్వింటా కు మిర్చిని కూడా కొనుగోలు చేయకపోవడం విచారకరమన్నారు.రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు ఐదు లక్షలు ఎకరాలపై మిర్చి పంట సాగు చేశారని, దళారులు ,వ్యాపారస్తులు ఎక్కడికక్కడే సిండికేట్ గా మారి రైతాంగ కష్టార్జితాన్ని కాజేస్తుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సిగ్గు చేటున్నారు. పైగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతూ మిర్చి రైతులను ఏదో మేలు చేయబోతున్నట్టు సమాజాన్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ధరల వ్యత్యాశ పథకం కింద ఆదుకుంటామని చెప్పి ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం భాదాకరమన్నారు. నాయకుల మాటలు కోటలు దాటుతున్న చేతలు గడపలు దాటడం లేదని, ఇప్పటికైనా మిర్చి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే రైతులు దగ్గర నుంచి నేరుగా క్వింటాలు మిర్చికి 21వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పండించే ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తద్వారా రవాణా ఖర్చులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి సింగరకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు,కౌలురైతుల సంఘంనాయకులు ఎస్ కె ఖాదర్ బాషా, చెన్నుబోయిన హనుమంతరావు,రామకృష్ణ, మేకల రమణయ్య, ఆవుల యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

# గడువు లోపు రీ సర్వే పూర్తి చేయాలి

### - కలెక్టర్ అరుణ్ బాబు..







**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

పల్నాడుభూముల రీ సర్వే ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. నకరికల్లు మండలం కండ్లకుంటలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న భూముల రే సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. భూములు రిసర్వే ప్రక్రియను గడువు లోపల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులతో మాట్లాడుతూ భూములు రీ సర్వే ప్రక్రియ వల్ల సమస్యలు ఏమైనా ఉన్నాయా, సక్రమంగా కొలతలు వస్తున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా ఉత్పన్నమైతే సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారిణి మధు కీర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ సూచన

## - శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్ లో ఉద్యోగ మేళా - విశిష్ట అతిథిగా పాల్గొన్న దామచర్ల నాగ సత్యలత









కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 19

శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్, ఒంగోలు లో ఉద్యోగ మేళా విజయవంతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్, ఒంగోలు లో నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు చిన్న, పెద్ద కంపెనీ అని చూసుకోకుండా కొంత కాలం అనుభవం వచ్చేంత వరకు పని చేస్తుంటే అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత మాట్లాడుతూ, యువతకు ప్రైవేట్ రంగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వ భరోసా మేలుకలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ టి. భరద్వాజ్ మాట్లాడుతూ, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ, యువతకు వ్యవసాయ రంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే.రవితేజ మాట్లాడుతూ, ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ జి. రవికుమార్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళని మా ప్రాంగణం లో నిర్వహించడం ఎంతో సంతోషం గా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, ఉద్యోగ మేళా నిర్వహణలో భాగమైన అధికారులు, ఎపీఎస్సీఎస్డీసీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 51 కంపెనీలు హాజరు కాగా 1615 మంది హాజరవ్వగా 506 మంది సెలెక్ట్ అయ్యారు, 134 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు.

# గాయత్రీ కళాశాల బస్సు దగ్ధం





పొన్నలూరు పెన్ పవర్, మార్చి 19

గాయత్రి కాలేజ్ కందుకూరు వారికి సంబంధించిన బస్సు చెరువు కొమ్ముపాలెం హైస్కూల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పొన్నలూరు, విప్పగుంట పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ముగిసిన తర్వాత చెరువుకొమ్ము పాలెం లో విద్యార్థులను డ్రాప్ చేసిన తర్వాత డ్రైవర్ బస్సును చెరువు కొమ్ముపాలెంలో పార్క్ చేయగా షార్ట్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తుగా మంటలు చెలరేగి బస్సు పూర్తిగా తగలబడిపోయినది. కాలేజీ యాజమాన్యం పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేయడమైనది.

# ఘనంగా జరిగిన ఇంటూరి అవినాష్ జన్మదిన వేడుకలు



కందుకూరు పెన్ పవర్, మార్చి 19:

కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు పట్టణం వెంకట నారాయణ బజార్లో గల అన్నా క్యాంటీన్ వద్ద పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేక్ కటింగ్ చేసి ఇంటూరి అవినాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటూరి అవినాష్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అన్నా క్యాంటీన్లో మూడు పూట్ల కోవూరు రోడ్ లోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయంను నెల్లూరు జిల్లా టెలికం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి, రాజ్యలక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ మున్నా చుండూరి శ్రీనివాసరావు, గుమ్మా శివ, కోట కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్ మరి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ కప్పగంతుల కు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 19

ప్రకాశం జిల్లాకు చెందిన సాహితీవేత్త కవి విమర్శకులు మార్కాపురం శ్రీ సాధన సాహితీ వేదిక కన్వీనర్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి కి 2025 ఉగాది సందర్భంగా కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ మాతృమూర్తి పేరిట రాష్ట్రస్థాయిలో సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతిభావంతులకు రెండు దశాబ్దాలకు పైగా ప్రతి సంవత్సరం అందిస్తున్న ఈ విశిష్ట పురస్కారానికి ఈ సంవత్సరానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఒంగోలులోని కాపు కళ్యాణ మండపం నందు ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం జరుగనున్న శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు ప్రసాద్ బాబు వెల్లడించారు.



# యాజమాన్య విద్య ద్వారా సువర్ణావకాశాలను పొందవచ్చు

## - ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి



బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మార్చి 19:

పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో యాజమాన్య విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులకు నేటి కాలంలో ఉద్యోగ,ఉపాధి పరంగా సువర్ణావకాశాలు మెండుగా ఉన్నాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. బుధవారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో ప్రొఫెసర్ మూర్తి మాట్లాడారు. యాజమాన్య విద్యను అభ్యసించిన విద్యార్థులలో నాయకత్వపు లక్షణాలు మెండుగా ఉంటాయని, అటువంటి వారిలో టీము స్పిరిట్ ఆశించిన మేరకు ఉంటుందని అన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యక్తి తనకు అవసరమైన మేరకు విజ్ఞానాన్ని సముపార్జించు కోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్య ద్వారా ప్రత్యేకమైన మెళకువలను తెలుసుకో వచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథి ఉపన్యాసం ఇచ్చేందుకు విచ్చేసిన గోవా విశ్వ విద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ బొమ్మదేవర రమేష్ తన ప్రసంగంలో " డైనమిక్స్ ఆఫ్ బిజినెస్ ఎడ్యుకేషన్" అనే అంశం మీద విద్యార్థులకు అనేక అంశాల మీద వివరంగా తెలియజేసి, వారికి యాజమాన్యపు విద్య, విద్యా వినియోగంలో యాజమాన్యాలు లక్షణాలను పెంపొందించు కోవడం,సమాజ శ్రేయస్సులో భాగంగా యాజమాన్యపు విద్య ఆవశ్యకత ఏవిధంగా ఉంటుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలోనూ, నాయకత్వపు పటిమను పెంపొందించడం లోనూ యాజమాన్య విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఇందులో భాగంగానే డిగ్రీ స్థాయిలో సాధారణ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులతో బాటు గా ఇంజనీరింగ్, ఫార్మా తదితర విభాగాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు సైతం పి.జి స్థాయిలో యాజమాన్యపు విద్యను అభ్యసించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు హెడ్ డాక్టర్ బి. పద్మజ తో బాటు పలువురు సహాయ ఆచార్యులు ఈ అతిథి ఉపన్యాస కార్యక్రమంలో ప్రసంగించడం జరిగింది. సమావేశం అనంతరం ఈ కార్యక్రమానికి అతిథి ఉపన్యాసకునిగా హాజరైన గోవా యూనివర్శిటీకి చెందిన విశ్రాంత ప్రొఫెసర్ బొమ్మదేవర రమేష్ ను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ బోధన, బోధనేతర సిబ్బంది, ఏ.కే యూ కళాశాల ఎం.బి.ఏ,.ఎం.కాం విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిఖిల్ చౌదరికి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అభినందనలు



కందుకూరు పెన్ పవర్ మార్చి 19:

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల సి ఎస్ ఈ విభాగం ప్రొఫెసర్ సాదినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక బృందానికి గర్వకారణంగా మారినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ నిఖిల్ చౌదరి ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఎంబిబిఎస్ పూర్తిచేసి, ఆ తర్వాత సాఫ్ట్వేర్ ఇంజనీర్గా స్థిరపడిన నిఖిల్, విద్యపై తన అపారమైన ఆసక్తితో దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీదారులను అధిగమించి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించడం అద్భుతమైన విషయం అని అన్నారు.అలాగే సి ఎస్ ఈ విభాగంలో సాదినేని శ్రీనివాసులు కృషి మరువలేనిది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఈ విజయాన్ని ఘనంగా గుర్తిస్తూ, సాదినేని నిఖిల్ చౌదరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది మా కళాశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని వారు తెలిపారు. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శాదినేని నిఖిల్ చౌదరి భవిష్యత్కు శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చొరవతో సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారులకు రూ 41,03,192/- పంపిణీ

## బాధితులకు అండగా సీఎం సహాయ నిధి – సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మహేంద్ర నాథ్









**చీరాల,పెన్ పవర్,మార్చ్ 19**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 36 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమనిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి చేయూత



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 19:**

కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రీషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది.

# బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ఏకగ్రీవ ఎన్నిక





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి19:**

బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు స్నేహశీలి మృదు స్వభావి అయినా కంచర్ల అవినాష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండు పర్యాయములు పనిచేశారు మరల బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కంచర్ల అవినేష్ పలువురు ప్రముఖులు అవినాష్ మిత్రమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు...

# ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలి

## మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

చిలకలూరిపేట : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక చొరవచూపాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు.పురపాలక సంఘం లోని తన కార్యాలయంలో బుధవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా పలువురు పట్టణ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకుపట్టణ సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు, పట్టణ జనాభా కు తగ్గటుగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీంట్లో భాగంగా మంచినీటి సరఫరా లో కొన్ని ప్రాంతాల్లో కొంత అసౌకర్యం కలిగిందని పుర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెల్లవారు ఝామున ప్రార్థన కు వెళ్ళు వారికి ఇబ్బందులు పడకుండా ఆయా ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు,అదే విధముగా అన్ని వార్డుల పరిధిలోని విధి లైట్లకు మరమ్మతులుచేస్తున్నామున్నారు,అవసరమైన చోట విద్యుత్ స్థంభాల ఏర్పాటుపై సంబంధిత డిఇ తో మాట్లాడటం జరిగిందని అన్నారు, వార్డుల పరిధిలో బోర్లు మరమ్మతులు జరుగుతున్నాయని చెప్పారు, చేతిపంపుల విషయంపై ఆయన స్పందిస్తూ పంపు ఎక్కడ వేయాలి తదితర వివరాలను ఇంజనీరింగ్ అధికారులకు,మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తే పరిశీలించి పంపు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



# బాపట్ల వాసి "బొడ్డుపల్లి" వెంకట శివకుమార్‌కు పీ.హెచ్డీ డాక్టరేట్ డిగ్రీ

## తండ్రి ఆశయాలు కొనసాగిస్తున్న తనయుడు



**పెన్ పవర బ్యూరో మార్చి 19 బాపట్లబాపట్ల**

బాపట్ల : దేశంలోనే అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాల్లో ఒకటైన బిట్స్ పిలాని విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రం నుండి బాపట్ల కు చెందిన బొడ్డుపల్లి వెంకట శివ కుమార్ పి హెచ్ డి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులోని బొడ్డుపల్లి వారి వీధికి చెందిన రిటైర్డ్ పంచాయతీరాజ్ శాఖ అధికారి బొడ్డుపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యవతిలా పెద్ద కుమారుడు బొడ్డుపల్లి వేంకట శివకుమార్ ఆచార్యులు డాక్టర్ కె వి జి చంద్రశేఖర్ పర్యవేక్షణలో "డిజైన్, సింథసిస్ అండ్ బయలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ నైట్రోజన్ బేస్డ్ హేటిరో సైకిల్స్ యాజ్ యాంటీ ట్యుబర్కులర్ ఏజెంట్స్" అనే అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. బిట్స్ – హైదరాబాద్ డాక్టరల్ అడ్వైజరీ కమిటీ సభ్యులైన డాక్టర్ అనుపమ్ భట్టాచార్య మరియు డాక్టర్ మానబ్ చక్రవర్తి వారి సూచనలతో ఎగ్జామినర్స్ అయినా డాక్టర్ ఉదయ్ కుమార్ %ఈ% (ఎన్ ఐ టి సూరత్కల్ ) మరియు డాక్టర్ పవన్ కుమార్ (ఐ.ఐ.టి గౌహతి ) కి తన థీసిస్ ను పంపించడం జరిగింది. వారు థీసిస్ ను క్షుణ్ణంగా పరిశీలించి , సంతృప్తి చెంది, ఆమోదించడం జరిగింది. కాగా బొడ్డుపల్లి వెంకట శివ కుమార్ తండ్రి బాపట్ల కు చెందిన కీర్తిశేషులు బొడ్డుపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గతంలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొంది , అప్పట్లో మాజీ మంత్రి, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు అయినా గాదె వెంకటరెడ్డి పీ.ఏ గా పనిచేశారు. తరువాత ఎల్.ఎల్ .బి పూర్తి చేసి బాపట్ల బారసోసియేషన్ లో సభ్యులుగా కొనసాగుతూ బాపట్ల వాసులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించి 2021లో మరణించారు. తండ్రి స్ఫూర్తితో బొడ్డుపల్లి వెంకట శివకుమార్ ఉద్యోగం చేస్తూ క్లిష్టమైన పీహెచ్డీ కోర్సును పూర్తి చేయటం గమనార్హం . తండ్రి కల నెరవేర్చడం చాలా ఆనందంగా ఉందని ఈ క్షణం ఆయన లేకపోవడం బాధాకరమని తెలిపారు. అంతేగాక ఎన్నో ఒడిదుడుకుల్లో తనకు తగిన ప్రోత్సాహం సహాయ సహకారాలు అందించిన తన భార్య బాలచంద్రిక తన డిగ్రీ సాధించడానికి పూర్తిగా దోహద పడిందని చెప్పారు. శివకుమార్ తన ఇద్దరు పిల్లలు అయినా హిమనీష్, శ్రేయాన్ష్ కూడా భవిష్యత్తులో మంచి పరిశోధన చేయగలరని ఆశిస్తున్నానని చెప్పారు. మానవాళికి ఉపయోగపడే శాస్త్రీయ పరిశోధనలు ఇంకా జరగాలని తన వంతు కృషిగా డాక్టరేట్ ను పొందడమే కాకుండా సమాజానికి సాధ్యమైనంత మేలు జరిగేలా కృషి చేస్తానని ప్రతిభ కలిగిన వారికి తగిన సూచనలు సలహాలు అందించి మంచి ఉద్యోగ అవకాశాలు అందించేటట్లుగా కృషి చేస్తానని డాక్టర్ శివకుమార్ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న పట్టణ ఎస్సై శివరామకృష్ణ

## పదవ తరగతి విద్యార్థి హాస్పిటల్ కి తీసుకొని వైద్యం అందించిన:ఎస్సై శివరామకృష్ణ.

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు 17వ తేదీ నుండి ప్రారంభమైన వీటికి అన్నిచోట్ల పటిష్టమైన కట్టుదిట్ట చర్యలు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చేసినారు.ఈ నేపథ్యంలో చిలకలూరిపేట పట్టణంలో ఒక విద్యార్థి నిన్నటి నుండి జ్వరం,తీవ్రమైన హైడ్రేషన్ మరియు బలహీనతతో అనారోగ్యానికి గురై ఎగ్జామ్ కి హాజరు కావడం జరిగింది.ఈ రోజు కూడా ఎగ్జామ్ రాస్తుండగా ఆమె ఇబ్బంది గమనించిన ఉపాధ్యాయులు పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన చిలకలూరిపేట అర్బన్ ఎస్సై శివరామకృష్ణ ఆ విద్యార్థిని పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించి, ఆమె అత్యధికంగా నీరసంతో ఉండడంతో గ్లూకోజులు ఎక్కించి మెరుగైన పరిస్థితి తీసుకొని వచ్చి జరిగింది.ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఎస్సై శివరామకృష్ణ ను అభినందించారు.





# పన్ను వసూళ్ల లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది

## మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరిబాబు..

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 19:**

చిలకలూరిపేట పట్టణ ప్రజలు 2024– 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్నులు ఈ నెలాఖరులోగా చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీ హరిబాబు అన్నారు.బుధవారం నాడు పట్టణ ప్రముఖులు వారి ఆస్తి పన్నుకి సంబంధించిన 10 లక్షల రూపాయల చెక్కునురెవిన్యూ ఆఫీసర్సుబ్బారావు రెవిన్యూ ఇన్సపెక్టర్ గిరిబాబు,అడ్మిన్ సెక్రటరీ లు కలిసి మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరిబాబు కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే పన్ను వసూళ్ల లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది,పురపాలక సంఘం పరిధిలో పన్ను వసూలుకు ప్రణాళిక ప్రకారం ఫిబ్రవరి నేల నుండి ఆటోలు, మైకుల ద్వారా, కరపత్రాలు పంచి... ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం వల్లే ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆస్తి పన్నులు చెల్లిస్తున్నారు అని తెలిపారు.

**గత ఏడాది పన్ను వసూళ్ల పురోగతి లేక....**

గత ఐదేళ్ల కాలం క్రితం వరకు కేవలం రెవెన్యూ ఆఫీసర్,రెవిన్యూ ఇనస్పెక్టర్,లు బిల్ కలక్టర్ మాత్రమే ఉండి పన్నులు వసూలు చేసేవారు. అప్పుడు సుమారుగా ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 65 నుంచి 75 శాతం వరకు వసూలు చేసే వారు.గత ప్రభుత్వం నియమించిన సచివాలయం వ్యవస్థ వచ్చిన తర్వాత పట్టణ పరిధిలో రెవెన్యూ కార్యదర్శులు 29 మంది అన్ని వార్డుల్లో ఉన్నారు. కానీ పురోగతి మాత్రం పన్నులు వసూళ్లు లో కనిపించడం లేదు.ఎక్కడ తప్పు జరుగుతుందో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి ప్రతి రెండు అర్ధ సంవత్సర లో పన్నులు వసూలు పై దృష్టి సారిస్తే నేడు ఈ పరిస్తితి వచ్చేది కాదు. ఈ పరిస్తితి మారితే తప్ప 100 శాతం పన్నులు వసూలు సాధ్యం కాదు,ఇలా ప్రతి ఏటా మొండి బకాయిల పెరిగిపోవడం తప్ప తగ్గడం ఉండదు.

**100% శాతం పన్నుల వసూలు లక్ష్యంగా ప్రణాళిక.:ఆర్.ఓ సుబ్బారావు.**

మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిలు చాలావున్నాయన్నాయాన్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు పర్యవేక్షణలో ఆస్తి పన్నుల వసూళ్లకు ప్రణాళిక ప్రకారం సమిష్టిగా కృషిచేస్తున్నామని.

100% శాతం పన్నుల వసూలు లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం సుమారు కేవలం 60 శాతం మాత్రమే ఆస్తి పన్నులు వసూలు చేయడం జరిగిందని.రెండేళ్ళ కన్నా ఎక్కువ బకాయిలు ఉన్న సుమారు 1170 గృహలను గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేశామని,భారీ మొత్తంలో పన్ను బకాయిలున్న మొండి బకాయి దారులకు లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది.మున్సిపల్ యాక్ట్



ను అనుసరించి కుళాయి తొలగింపు,జప్తు చేసే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలందరూ పన్నులు మార్చి 31 తేదీలోపు మీ దగ్గరలో వున్న సచివాలయాల్లో కాని, మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి దోహదపడాలని ఈ సందర్బంగా రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు పుర ప్రజలను కోరారు.

**ముఖ్య గమనిక...**

మార్చి 31 నాటికి పన్ను బకాయి దారులు పన్ను చెల్లించని యెడల ఏప్రిల్ మొదటి వారంలో కోర్టులో కేసులు వేసి సదరు బకాయి దారుల నుండి డబ్బులు వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

# శాశ్వత స్మశానంకు స్థలం కేటాయింపు

## - సర్పంచ్ పుష్పలత- శివరామ్, పంగులూరి. పుల్లయ్య

**పెన్ పవర్ కారంపూడి మార్చి 19**

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు గంగానపల్లి. పుష్పలత – శివరామ్ , టిడిపి నేత పంగు లూరి. పుల్లయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు, పంచాయతీ సెక్రెటరీ చేతుల మీదుగా పలు కులాలకు బుధవారం సాయంత్రం స్థలమును కేటాయించారు. కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పలు కులాలకు శాశ్వత స్మశానం కి స్థలం లేక అంత్యక్రియలు చేసేందుకు ఎంతోమంది ఇబ్బంది పడ్డ రోజులు ఎన్నో ఉన్నాయి. శాశ్వత స్మశాన స్థలం కోసం 30 సెంట్లు




భూమిని పలు కులాల సమక్షంలో పంచాయతీ కార్యాలయంలో తీర్మానం చేశారు. ఎరుకల కులానికి వారికి 10 సెంట్లు , బుడబుక్కల కులానికి కి చెందిన వారికి 8 సెంట్లు, మాల కులాని వారికి 8 సెంట్లు, కుమ్మరి కులాలకు చెందిన వారికి 2 సెంట్లు, కంసాలి వారికి 2 సెంట్లు స్థలమును అంత్యక్రియలకు వాడుకునేందుకు స్థలాన్ని కేటాయించారు. దీంతో పలు కులాల వారు శాశ్వత స్మశానం కు స్థలం కేటాయింపుకు సహకరించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్యం షాపుల నియంత్రించి మహిళల పట్ల

# ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోండి

విశ్రాంతి ఉపాధ్యాయురాలు సి. శారద.




**కావలిపెన్ పవర్ మార్చి 19**

కావలి పట్టణంలో ఒక క్రమం లేకుండా అక్రమంగా మద్యం షాపులు రోజురోజుకీ తన ప్రదేశాలను మార్చుకుంటూ జనావాసాల మధ్యలో వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు అసౌకర్యాన్ని కల్పిస్తున్నాయని వాటిని ఎన్డీఏ ప్రభుత్వం మరియు కావలి నియోజక వర్గ పరిధిలో ఉన్న మద్యం షాపులపై కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయురాలు సి.శారద తెలిపారు. కావలి పట్టణంలో అసలు మున్సిపల్ పర్మిషన్ లేకుండానే ఎక్సైజ్ అధికారులు తమ స్వలాభం కోసమో.... మద్యం షాపులపై ఉన్న ప్రేమ తెలియదు కానీ నియంత్రణ లేకుండా ఇష్టానుసారంగా మద్యాన్ని విక్రయిస్తున్నారని వారు తెలిపారు. కావలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉంది మరియు బిపిఎస్ సెంటర్లో మద్యం మార్ట్ ను ప్రారంభించి నిత్యము లక్షల్లో ప్రజలు తిరుగుతూ ఉంటారు. అక్కడ ప్రదేశంలో మద్యం మద్యం సేవించి అక్కడ మహిళలను ట్రాఫిక్ ను అంతరాయం కలిగిస్తూ... మద్యం మత్తులో వారు ఏమి చేయుచున్నారో తెలియక అక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ప్రజలను మహిళలను అనేక విధాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నత అధికారులు కానీ పోలీస్ యంత్రాంగం కానీ ఎందుకు నియంత్రించలేకపోతుందో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయిందని షాపు ఒక దిక్క ప్రారంభించాలి అంటే దానికి మున్సిపాలిటీ అనుమతులు తప్పనిసరి అయితే ఈ అనుమతులు లేకుండానే , అధికారుల అండదండలతో ప్రభుత్వ రాజకీయ నాయకుల సహకారంతో ఈ మద్యం షాపులు విచ్చలవిడిగా, బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని ప్రజలు నిరంతరం వాపోతున్నప్పటికీ ప్రభుత్వనికి ఉన్నత అధికారులకు ఇది ఏమీ పట్టనట్టుగా ఉంటున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో మద్యం షాపులు ఊసర వెల్లిలాగా మారుస్తూ... ఉన్నాయని వాటిని నియంత్రించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులకి సంబంధిత అధికారులకు ఉందని మహిళలపై ప్రజలపై ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోకుండా నియంత్రించాలని కోరారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

# బహుమతులు అందజేసిన కమిషనర్ జి. శ్రావణ్ కుమార్



**కావలి పెన్ పవర్ -మార్చి 19**

రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ నివారణ తో కాలుష్యాన్ని నివారించవచ్చు తద్వారా ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపకుండా ఉంటుందనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన ప్రణాళికను ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ జి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు అనంతరం ప్లాస్టిక్ వలన సమాజంలో పర్యావరణ ఏ విధంగా ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతోందని అంశంపై ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు గా సమాజాన్ని అన్ని విధాల తీర్చేదిద్దగల సమర్థవంతులు అయిన విద్యార్థి దశనుండే సమాజంలో చెడు ఎక్కడైతే ఉందో ఆ చెడుని తొలగించేందుకు ఒక ప్రత్యేక ప్రణాళిక ప్రకారం జీవించాలని అన్నారు. ప్లాస్టిక్ పై తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యం పై వాటి ప్రభావం ఎంతవరకు పనిచేస్తున్నాయని తెలపాల్సిందిగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు టీచర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెంచుగాని పాలెంలో పర్యటించిన పీ.డీ. గంగాభవాని






**కావలి రూరల్ - పెన్ పవర్ మార్చి19**

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ గ్రామంలో భాగంగా వంద శాతం ఇంకుడు గుంతలు ఉన్న గ్రామంగా కావలి రూరల్ మండల పరిధిలోని చెంచుగాని పాలెం పంచాయితీని జిల్లా కలెక్టర్ ఆనంద్ మోడల్ గా ఎంపిక చేసినట్లు డ్వామా పీడీ గంగ భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం చెంచుగానిపాలెంలో ఇంకుడు గుంతలు నిర్మాణంను ఏ.పీ.డి. మృదుల, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా చూడాలని, వారం రోజుల్లో నిర్మాణంలో ఉన్న అన్నీ ఇంకుడు గుంతలు పూర్తవ్వాలని ఎంపిడిఓ శ్రీదేవిని ఆదేశించారు. అనంతరం పిడి మాట్లాడుతూ గ్రామాల్లో సరైన డ్రెయినేజీ కాలువలు లేక నీటి నిల్వలతో మురికి కూపంగా ఉంటున్నాయన్నారు. దీంతో దోమలు ఉత్పత్తి కావడం, వ్యాధులు ప్రభలుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని, దీని ప్రయోజనాలు పరిశీలించి మిగిలిన గ్రామాల్లోనూ అమలు చేసేందుకు చెంచుగాని పాలెం ను మోడల్ గా తీసుకున్నట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో 401 గృహాలు ఉండగా ఇప్పటికే 180 ఇళ్ళకు గతంలో ప్రభుత్వం ఇంకుడు గుంతలు నిర్మించిందని, 35 గృహాలకు వారు వారే స్వయంగా తవ్వుకునట్లు చెప్పారు. మిగిలిన 186 గృహాలకు ప్రభుత్వం నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన నిధులు మన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కాంట్రాక్టర్ల ద్వారా వీటిని నిర్మించడం వలన లబ్ధిదారులకు ఎటువంటి భారం కలగకుండా ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో మన మండలంలోని చించుగానిపాలెం గ్రామంను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇక్కడ ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జంపాని రాఘవులు, సచివాలయ కార్యదర్శి విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

# వీర బ్రహ్మేంద్రస్వామి గుడిలో ప్రత్యేక పూజలు

ఆట్టుకున్న స్థానిక ప్రజలు.
గుడి కమిటీ సభ్యులకు తెలిసి పూజలు జరుగుతున్నాయని
అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.





**కావలి పెన్ పవర్- మార్చి 19**

కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని నవవికాస్ సెంటరు వద్దనున్న వీర బ్రహ్మేంద్రస్వామి గుడిలో కరోనా నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు బుధవారం ఆ గుడిలో పూజలు నిర్వహిస్తున్నారని తెలియడంతో అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. పూజలు చేస్తున్న పూజారులను ప్రశ్నించగా వారు స్పందించలేదు అన్నారు. అనంతరం రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ గుడి అంటే నిత్యం దీపదూప నైవేద్యాలు, నలుగురు భక్తులు వచ్చి స్వామిని దర్శించు కోవడం జరుగుతాయి. కానీ కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని నవవికాస్ సెంటరు వద్దనున్న వీర బ్రహ్మేంద్రస్వామి గుడి కేవలం ప్రత్యేకమైన పూజలకు నిలయంగా మారిందన్నారు. శాంతి పూజలు, వివిధ రకాల అనుమానస్పద పూజలు జరుగుతున్నాయి తెలిపారు. కరోనా సమయం నుండి ఇక్కడ పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. గతంలో ఇదే విధంగా పూజలు చేస్తుండడంతో అయ్యప్ప మాలలు ధరించిన కొంతమంది స్థానిక ప్రజలు పూజారులను ప్రశ్నించగా వారు ఎక్కడ కూడా పూజలకు అనుమతి ఇవ్వకపోవడంతో నిర్వహించిన చోట పోలీసులు తరుముకోవడంతో అప్పుడు ఈ దేవస్థానం వేలుగులోకి వచ్చిందని అప్పటినుండి ఈ గుడిలో పూజలు నిర్వహిస్తున్నామని ఇక్కడ ఎటువంటి అభ్యంతరాలు గాని ఆటంకాలు కానీ లేకపోవడం వల్ల పూజలు నిర్వహిస్తున్నామని వారు చెప్పడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ పూజ చేయించుకోవడానికి అనేక జిల్లాలు, రాష్ట్రాల ,నుండి కూడా ప్రజలు వస్తుంటారని అన్నారు. ఒకప్పుడు ఆ గుడి ధర్మకర్త రామారావు ఎంతో కష్టపడి ఆలయ నిర్మాణం చేపట్టి భక్తులు వచ్చి పూజలు చేసుకునే విధంగా చేశారు అని ఏడాదికి ఒకసారి ఆరాధనలు నిర్వహించి ఉత్సవాలు, అన్నదానాలు చేసేవారు కానీ ఆయన కరోనా సమయంలో చనిపోయిన అనంతరం ఈ గుడిలో చేయకూడని పూజలు జరుగుతున్నాయని ఈ పూజలు జరగడం వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలు అందరూ భయంధారులకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ గుడిలో జరుగుతున్నటువంటి అభ్యంతరకర పూజలను నిలిపివేసి భక్తులకు ఉపయోగపడే విధంగా గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తిరుపాలమ్మ, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, కోటేశ్వరరావు, శ్రీనివాసులు, వేణు, పవన్, నరసింహం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

## -పసుపులేటి పెంచలయ్య.



**కావలి పెన్ పవర్ మార్చి 19**

కావలి పట్టణంలో పది రోజులపాటు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయల సమావేశం లో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సిపిఐఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర ఈనెల 8వ తేదీ నుండి పది రోజుల పాటు కావలి పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. పట్టణంలో ముసునూరు ఇందిరమ్మ కాలనీలు ఏర్పడి చాలా సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ నీటి సరఫరా లేనందున అక్కడి ప్రజలు నీటి కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్యాంకర్ల ద్వారా పోసే నీళ్లు త్రాగటానికి పనికి రావని కొన్ని సందర్భాలలో ప్రజలు డబ్బులు పెట్టి నీళ్ళని కొనుక్కుంటున్నారని అదేవిధంగా 22వ వార్డులో ఇందిరా నగర్ కు కూడా మునిసిపల్ వాటర్ సరఫరాలేదని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీకి సగం కాలనీకి మాత్రమే నీటి సరఫరా అరా కొరా జరుగుతుందని సగం కాలనీకి పూర్తిగా నీటి సరఫరా జరగడం లేదని రెండు బోర్లు చెడిపోయి ఉన్నప్పటికీ బోర్లు రిపేరు చేసిన సందర్భం కూడా లేదని బావి నీళ్లతో కాలం గడుపుతున్నారని అన్నారు. అదేవిధంగా చెరువు కట్ట గిరిజన సంఘానికి పూర్తిగా నీటి సరఫరా లేదని వెంగయ్య గారి పాలెంలో కూడా మున్సిపల్ వాటర్ సరఫరాలేదని మర్థురుపాడు గ్రామంలో కూడా అరకోర నీళ్లతో కాలం గడుపుతున్నారని తెలిపారు. ముసునూరు ముస్లిం కాలనీ, అరుంధతి వాడా ఇంకా పట్టణంలో మరికొన్ని ప్రాంతాలకు మునిసిపల్ వాటర్ సరఫరా లేనందున ప్రజలు త్రాగేదానికి నీళ్ల కొరకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా టిడ్కో అపార్ట్మెంట్ ఇల్లు లు పూర్తయినప్పటికీ ఇంకా చాలా మంది లబ్ధిదారులకు రకరకాల కారణాలు చూపి ఇల్లు ఇవ్వకుండా ఆఫీసులు బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని జగనన్న ఇల్లు నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆగిపోయి ఉన్నందున పేదలు సొంత ఇంటి కళ నిరాశలుగా మిగిలిపోతున్నాయని అన్నారు. ముఖ్యంగా పెరిగిన కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు వేల రూపాయల బిల్లులు వచ్చినందున ప్రజలకు భారమై ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని పెరిగిన ధరలతో కొని తినలేని పరిస్థితి ఉన్నదని చేసుకునేందుకు పూర్తిగా కూలి పనులు కూడా లేనందున కుటుంబాల పోషణ కూడా కష్టంగా ఉన్నదని పట్టణ ప్రజలు ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజలకు మేలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకపోగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐఎం పార్టీ ప్రజలను సమీకరించి త్వరలో ఆందోళన చేస్తామని అప్పటికీ పరిష్కారం కాకపోతే దశల వారి ఆందోళన కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.క్రిష్ణ మోహన్, జి.మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య నాయకులు చెన్నయ్య పాల్గొన్నారు.

# మంత్రి పదవికి ఇంకా టైముంది

**విజయవాడ, మార్చి 19, పెన్ పవర్:** నాగబాబుకు మంత్రి పదవి ఎప్పుడు? ఉగాదికి ఇస్తారా? లేకుంటే జూన్ లో పదవి ఇస్తారా? లేకుంటే మంత్రివర్గ విస్తరణ సమయంలో పదవి కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు కొద్ది నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నాగబాబు ఏ సభలోను సభ్యుడు కారు. అందుకే ముందుగా ఎమ్మెల్సీ ని చేసి.. ఆపై మంత్రిని చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఎమ్మెల్సీ కావడంతో మంత్రి పదవి ఎప్పుడు ఇస్తారు అన్నది ప్రశ్న.మరోవైపు బిజెపికి ఒక మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చారు. సంఖ్యాబలం బట్టి తమకు మరో మంత్రి పదవి ఇవ్వాలని బిజెపి పట్టుబడుతోంది. బిజెపికి ఒకే ఒక మంత్రి పదవి కేటాయించారు. కానీ ఆ పార్టీ నుంచి దాదాపు 8 మంది గెలిచారు. సుజనా చౌదరి తో పాటు విష్ణుకుమార్ రాజు మంత్రి పదవి ఆశిస్తున్నారు. క్యాబినెట్ లో ఉన్నది ఒకే ఒక్క మంత్రి పదవి. అందుకే ఆ పదవి జనసేనకు ఇవ్వాలా? బిజెపికి ఇవ్వాలా? అనే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు.అయితే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలి. అయితే అది ఇప్పుడు ఇస్తారా? కొద్ది కొద్ది రోజులపాటు ఆగిన తర్వాత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న మంత్రులు పదిమంది కొత్తగా గెలిచినవారే. రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అప్పట్లో సీనియర్లకు



అవకాశం కల్పించి జూనియర్లకు పక్కన పెడతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే అంతవరకు మంత్రి పదవి అందని ద్రాక్షగా ఉంటుందన్నది ఒకసారి కొత్త టాక్.నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన పదవీకాలం ఆరేళ్లు. అందుకే మంత్రివర్గ విస్తరణ వరకు ఆయనకు వెయిట్ చేయిస్తారని తెలుస్తోంది. అప్పట్లో 25 మంది మంత్రుల్లో సగానికి పైగా ఉద్వాసన చెబుతారని.. వారి బదులు సీనియర్లకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ లెక్కన నాగబాబు అప్పటివరకు ఆగాల్సిందేనని కూటమి వర్గాలు చెబుతున్నాయి. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# లోకేశ్ కు పార్టీలో భారీ ఇమేజ్



**విజయవాడ, మార్చి 19 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఇప్పుడు క్యాడర్ కు ఆశాజనకంగా ఉన్నారు. లోకేశ్ తోనే సాధ్యమవతుందని క్యాడర్ బలంగా నమ్ముతుంది. చంద్రబాబు నాయుడు చట్టాలు, చట్టుబండలంటూ కాలయాపన చేస్తారని, లోకేశ్ మాత్రం గత వైసీపీ ప్రభుత్వంలో తమపై జరిగిన కక్ష సాధింపు చర్యలకు దిగిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలంటే నారా లోకేశ్ వల్లనే సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్ కు దగ్గరయ్యారని, వారి మనోభావాలను తెలుసుకుని వీలయినంత త్వరగానే క్యాడర్ ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని చెబుతున్నారు. టీడీపీ సోషల్ మీడియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజధాని పనులను గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అనేక మంది కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. ఊళ్లను వదిలి పారిపోయారు. అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు. జైళ్లకు వెళ్లి వచ్చారు. యువగళం పాదయాత్రలోనూ, తర్వాత ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ లోకేశ్ బదులుకు బదులు తీర్చుకుంటానని హెచ్చరించారు. వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బుక్ తయారవతుందని, అందులో జాబితా ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ క్యాడర్ ను పోలింగ్ కేంద్రాల వైపునకు వేగంగా నడపగలిగారు. లోకేశ్ వల్ల

సాధ్యమవుతుందని క్యాడర్ కూడా నమ్మింది. చంద్రబాబు ఊరుకున్నప్పటికీ లోకేశ్ ఊరుకోరని, తమను వేధించేవారిని వరసగా జైలుకు పంపేందుకు నారా లోకేశ్ వెనుకాడరని క్యాడర్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.చంద్రబాబు నాయుడు ఒకింత ఆలోచన చేస్తారు. రాజకీయంగానే కాకుండా ఆయన ప్రతీకారం వంటి వాటికంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. చంద్రబాబు నాయుడును కూడా గత ప్రభుత్వం వదల్లేదని, అలాంటి వారిని కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా చంద్రబాబుకు యాంటీగా పోస్టులు పెడుతున్నారు. అదే లోకేశ్ విషయానికి వచ్చే సరికి లోకేశ్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారంటూ నమ్ముతున్నారు. అందుకే క్యాడర్ లో రోజురోజుకూ లోకేశ్ కు ఇమేజ్ మరింత పెరుగుతుంది. చంద్రబాబుకు కూడా కావల్సింది అదే కావడంతో టీడీపీ క్యాడర్ లో మరింత ఉత్సాహం కనపడుతుంది.

# వెంటాడుతున్న పాపాలు

**తిరుపతి, మార్చి 19, పెన్ పవర్:** సరిగ్గా రెండేళ్ల క్రితం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఆరోజే వైసీపీ ఓటమి ఖరారయింది. 2022 జులై లేదా ఆగస్టు నెలలో నలుగురైదుగురితో ఒక కీలక మీటింగ్ .. నాకు సన్నిహితుడైన ఒక అన్న నువ్వు కచ్చితంగా రావాలి అని తీసుకెళ్లాడు.. 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద చర్చ నడిచింది.. అధికారపార్టీ పరిస్థితి బాగాలేదు అని అందరి అభిప్రాయం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగులుతుందని తేల్చి చెప్పారు.. ఆ కీలక నేత మాత్రం సర్లే చూద్దాం అంటూనే అయినా ఏమవుతుందిలే అనేశారు. ఈ మీటింగ్ జరిగిన రెండు నెలల తరువాత ఊహించని అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలోకి వచ్చారు..పశ్చిమ రాయలసీమ మరియు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరూ నాకు సన్నిహితులే. రాజధాని పనులను సొంత ప్లానింగ్ తోనే... మరోవైపు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారం మీద మంచి రిపోర్ట్ అందుతుంది.. మంచి ప్లానింగ్ ,ఓట్ల ఎన్ రోల్ మెంట్ , ప్రతి మండల కేంద్రంలో ఆయన టీమ్ తరుపున మీటింగులు పెట్టడం .. పని బాగుంది.. ఎక్కడ కూడా టీడీపీ పెద్ద స్థాయి నాయకుల మీద ఆధారపడకుండా ఆయన టీమ్ పనిచేసుకుంటూ వెళ్తుంది.. గెలుపుకు ఏమి చేయాలో అది చేస్తున్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో వ్యక్తిగత పరిచయం లేదు కానీ ఆయన క్లాస్ మేట్స్ ,మిత్రులు చాలా మంది నాకు ఫ్రెండ్స్ .. మా శంకరన్న ,బి టెక్ రవి ు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్లాస్ మేట్స్ .. సో రాంగోపాల్ రెడ్డి గురించి బాగా తెలుసు మరో వైపు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చిన్నప్పుడు అంటే తాను చదివేటప్పుడు తెలుసు.. వాళ్ళ మేనబావ నాకు ఇంటర్లో క్లాస్ మేట్.. శ్రీకాంత్ తండ్రి ఈనాడు రామయ్య గురించి కూడా అప్పటి నుంచే తెలుసు.. ఈనాడు రామయ్య దగ్గుబాటి చంద్రబాబు వర్గాల వైరం మధ్య నలిగిపోయి ఏ పదవి పొందలేకపోయారు కానీ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి.. మా మార్కాపురం కూడా తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కిందికే వస్తుంది.. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా కుటుంబం కీలకంగా పనిచేస్తుంది.. మొదటి ఎమ్మెల్సీ (2007)వితపు బాలసుబ్రహ్మణ్యం మా తండ్రి కాలేజ్ మేట్స్. 2023 జనవరి వచ్చింది.. అధికార వైసీపీ అభ్యర్థుల ప్రచారం ఎవరికీ అర్థం కాలేదు.. ఒక నియోజకవర్గం పోవటం స్థానిక ఎమ్మెల్యేతో కలసి వంద రెండు వందల మందితో మీటింగ్ పెట్టటం జగన్ కోసం ఓటు వేయండని అడగటం.. ఒక టీమ్ కానీ వార్ రూమ్ కానీ లేకుండా ప్రచారం జరిగింది.. టీడీపీ అభ్యర్థుల గెలుపు జనవరికే నిర్ధారణ అయ్యింది.. అనుకున్నట్లే సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే రోజు. 18 మార్చి 2023న కౌంటింగ్ జరిగింది ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మూడు వైసీపీ ఓడిపోయింది. విద్యా శాఖలో ఒక కీలక అధికారి ప్లానింగ్ వలన టీచర్స్ ఎమ్మెల్సీ లు రెండు వైసీపీ గెలిచింది.సరే.. ఎందుకు ఓడిపోయాం అని అంతర్మథనం జరిగిందా అంటే నాకు తెలిసి లేదు... మా ఓటర్లు వేరే ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందు అన్నారు.. అది సజ్జల గారి నిజమైన అభిప్రాయం కాకపోవచ్చు.. మీడియాకు ఏదో ఒక సమాధానం చెప్పాలి కాబట్టి ఆమాట అన్నారనిపించింది.. అప్పటి నుంచే పునాదులు... 2023 జనవరి నుంచే వైసీపీ ఓటమికి పునాదులు పడ్డాయి.. అప్పటి నుంచి టీడీపీ ప్రతి స్టెప్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు వైపే పడింది.. వైసీపీ 2023 జనవరిలో మేలుకొని ఉంటే గెలిచినా గెలవకున్నా ఇంత ఘోరమైన ఓటమి పాలయ్యేది కాదు .మొన్న మార్చి రెండో తేదీన టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని ఒక పెళ్ళిలో కలిసి మాట్లాడాను.. నాలుగో తారీఖున కౌంటింగ్ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద ఆయన అభిప్రాయం అడిగాను .. గుంటూరు-కృష్ణా ు గోదావరి గ్రాడ్యుయేట్ గెలుస్తాం, ఉత్తరాంధ్ర టీచర్స్ ఓడిపోతాం అని చెప్పారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు, కంచర్ల శ్రీకాంత్ గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంచార్జులుగా పనిచేశారు.. ఉత్తరాంధ్ర టీచర్స్ లో అభ్యర్థి వీరి మాట వినలేదు.. అందుకే ఓడిపోతాం అని ఆయన అంచనా.. ఆయన అంచనాలు నిజమయ్యాయి.. పోలింగ్ రోజున... గుంటూరు-కృష్ణ పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు నాకు ,మా అన్నకు చాలా కాలంగా పరిచయం.. ప్రతి ఎన్నికకు ఆయనకు మేము చేయగల మద్దతు ఇస్తాం.. మొన్న కూడా ఫిబ్రవరి పదిహేనున కలిశాను .. టీడీపీ బలాన్ని తట్టుకోగలమా అనే అనుమానం అందరిలో ఉంది. అనుకున్నట్లే పోలింగ్ రోజు అధికారపార్టీ బలాన్ని చూపించింది.. సార్ ఓడిపోయిన రెండుసార్లు టీడీపీ అభ్యర్థి మీదనే కావటం విశేషం. ఉత్తరాంధ్ర టీచర్స్ ఓటమి ప్రభుత్వానికి టీచర్లు కర్రు కాల్చి వాత పెట్టారు అని నాటి ప్రతిపక్షం విమర్శించింది. ఈ మూడు అంటే టీడీపీ గెలిచిన రెండు గ్రాడ్యుయేట్ , ఓడిపోయిన టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వం మీద ప్రజా అభిప్రాయంగా చూడవలసిన అవసరం లేదు. సమర్థులైన నాయకులు.. ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉంది కాబట్టి గెలిచారనో ప్రభుత్వ పనితీరు బాగాలేదు అందుకే టీచర్స్ ఓడించారనో భావించవలసిన అవసరం లేదు..ఆ స్థాయి అభిప్రాయలు గ్రౌండ్లో ఇంకా ఏర్పడలేదు. టీడీపీ ఎన్నికలను ఎంత సీరియస్ గా తీసుకుంటుంది ు ఏ స్థాయిలో ఎన్నికలు చేయగలదో ఈ ఫలితాలు చెబుతాయి.భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ు కంచర్ల శ్రీకాంత్ రూపంలో మాత్రం టీడీపీకి ఎన్నికలు చేయగలిగిన ఇద్దరు సమర్ధమైన నాయకులు దొరికారు ... పూర్వ ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ మూడేళ్ళ నుంచీ కుప్పంలోనే కాపురం ఉంటూ చంద్రబాబు గారి ఎన్నిక కోసం పనిచేశారు.. ఇప్పుడు కూడా అక్కడే ఉంటున్నారు.

# లయోలాకు అటానమస్ రద్దు...

**విజయవాడ, మార్చి 19, పెన్ పవర్:** విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను కృష్ణా యూనివర్శిటీ రద్దు చేసింది. కృష్ణా యూనివర్శిటీ నియమించిన కమిటీ విచారణలో పలు లోపాలను గుర్తించడంతో అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. లయోలా కాలేజీలో అకడమిక్, ఎగ్జామినేషన్స్, ఫైనాన్షియల్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలపై కృష్ణా యూనివర్శిటీ కొద్ది నెలల క్రితం విచారణకు ఆదేశించింది. కమిటీ దర్యాప్తులో పలు ఉల్లంఘనలు గుర్తించారు. యూజీసీ నియమనిబంధనలు ఉల్లంఘించినట్టు తేలడంతో ఆంధ్రా లయోలా కాలేజీ స్వతంత్ర హోదాను రద్దు చేసి కృష్ణా యూనివర్శిటీ అనుబంధ కళాశాలగా పరిగణించనున్నట్టు పేర్కొన్నారు. ఆంధ్రా లయోలా కాలేజీకి సంబంధించిన అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, కోర్సులు, ఫీజుల వివరాలు, పరీక్షలకు సంబంధించిన డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌లను పది రోజుల్లో యూనివర్శిటీకి అప్పగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన అఫిలియేటెడ్ కాలేజీలతో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు. విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేయడానికి యూజీసీ నియమ నిబంధనలు పాటించకపోవడం కారణంగా చెబుతున్నా అసలు కారణం మాత్రం కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించ పోవడంగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా లయోలా కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించాలంటూ స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందుకు కాలేజీ యాజమాన్యం నిరాకరిస్తోంది. ఈ వివాదంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నాలు కూడా చేసింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో కాకుండా ప్రైవేట్ కాలేజీ స్థలంలో వాకింగ్ కోసం పట్టుబడుతున్నారని లయోలా అభ్యంతరం తెలిపింది. నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. 1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది. కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది. వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా గతంలో ఆరోపించింది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. లయోలా కాలేజీ గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించే విషయంలో వివాదం కొనసాగుతుండగానే కాలేజీ వ్యవహారాలపై యూనివర్శిటీకి ఫిర్యాదులు అందాయి. యూజీసీ అనుమతులు పునరుద్దరించక పోవడంతో పాటు పరీక్షల నిర్వహణ, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలపై కృష్ణా యూనివర్శిటీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

# రాష్ట్రం యూనిట్ గా ఎస్సీ వర్గీకరణ



**కాకినాడ, మార్చి 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికకు ఏపీ క్యాబినెట్ అమోద ముద్ర వేసింది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం మొత్తం యూనిట్‌గా రిజర్వేషన్లను అమలు చేయనున్నారుతాజా నిర్ణయం ప్రకారం ఏపీలో ఏ, బీ, సీ కేటగిరీలుగా రిజర్వేషన్ అమలు చేస్తారు. ఏ క్యాటగిరీలో రెల్లి, ఉపకులాలకు 1%, మాల, ఉపకులాలకు 7.5 శాతం, మాదిగ, ఉపకులాలకు 6.5%. రిజర్వేషన్లకు మంత్రుల సంఘం సిఫారసుల్ని క్యాబినెట్ అమోదం తెలిపింది. క్యాబినెట్ నిర్ణయంపై మార్చి 20న అసెంబ్లీలో చర్చించి ఆ తీర్మానాన్నిజాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపుతారు. ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేయాలని భావించినా 2021 జనాభా లెక్కలు జరగక పోవడంతో 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ చేపడతారు. తాజా అంచనాలు లేకుండా జిల్లా యూనిట్ అమలు చేయడంపై అభ్యంతరాల నేపథ్యంలో రాష్ట్రం మొత్తాన్ని యూనిట్‌గా పరిగణిస్తారు. ఉమ్మడి జిల్లాలను 26 జిల్లాలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీలో కొత్త జిల్లాల్లో ఎస్సీల జనాభాపై కచ్చితమైన సమాచారం లేనందున రాష్ట్రం యూనిట్ గా అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 2026 జనాభా గణన తర్వాత వర్గీకరణను జిల్లా యూనిట్ అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తారు. ఏ- కేటగిరీలో రెల్లి, ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్.. బీ కేటగిరీలో మాదిగ, ఉపకులాలకు 6.5 శాతం.. సీ కేట గిరీలో మాల, ఉపకులాలకు 7.5 శాతం రిజ ర్వేషను ప్రతిపాదిస్తూ రాజీవ్ రంజన్ మిశ్ర నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రాష్ట్ర ప్రభు త్వానికి ప్రతిపాదించింది. ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపులో జాప్యం, తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన తర్వాత రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఏక సభ్య కమిషన్ నివేదికపై ఈ నెల 20న అసెంబ్లీలో చర్చించను న్నారు. బేడ, బుడగ జంగాలను రెల్లి కేటగిరీ కింద చేర్చే అంశంపై కూడా అసెంబ్లీలో చర్చి స్తారు. ఏపీలో ఎస్సీ వర్గీకరణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. మాల ఉపకులాలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయి. జిల్లా యూనిట్ అమలు చేయాలని కొందరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి సూచించారు. రాజీవ్‌రంజన్ మిశ్రా నివేదిక, ఆ నివేదికపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించారు. గత ఏడాది నవంబరు 15న ఏకసభ్య కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం 2 నెలల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్రంలోని ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ సంఘాలు, మేధావులు, ఉద్యోగుల నుంచి వినతులు తీసుకున్నారు. ఎస్సీల్లోని అన్ని ఉపకులాల నేతలు, ఉద్యోగ సంఘాలతో చర్చించారు. కొన్నిచోట్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు వినతిపత్రాలు అందించారు. ఏడాది నవంబరు 7న సచివాలయంలో 23 మంది కూటమి దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతోపాటు ఎన్నికల హామీపై కూడా వారితో చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ అమలు చేస్తామని అప్పట్లో చంద్రబాబు ప్రకటించారుఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్.. వైసీపీ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా చేపట్టిన ఎస్సీ జనాభా గణనను ప్రాతిపదికగా చేసుకుంది. ఆ సర్వే సమగ్రంగా జరగలేదని ఫిర్యాదులు వచ్చాయి. సర్వేను తిరిగి చేపట్టాలని ఎస్సీ మాల వర్గం డిమాండ్ చేస్తోంది. కొత్తగా పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్ల పరిమితిని పెంచడం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సర్వేను పరిగణనలోకి తీసుకోకుండా సమగ్రంగా సర్వే చేపట్టాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో కాకుండా కమిషన్ ఉమ్మడి 13 జిల్లాల్లోనే పర్యటించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# వరల్డ్ కప్ గెలిచినప్పుడు ఆరు రోజుల పిల్లోడు.. ఇప్పుడు ధోనీతోనే ఐపీఎల్ ఆడుతున్నాడు!







**హైదరాబాద్ పెన్ పవర్:** సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో 13 ఏళ్లు కుర్రాడు వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టి ఆకర్షించాడు. రూ.30 లక్షల బేస్ ప్రైజ్?తో వేలంలో కి వచ్చిన ఈ యువ క్రికెటర్?ను రాజస్థాన్ రాయల్స్ కోటీ పది లక్షలకు దక్కించుకుంది. ఐపీఎల్ లో జాక్ పాట్ కొట్టిన ఈ పదమూడేళ్ల చిచ్చర పిడుగు కోటీ పది లక్షలకు అమ్ముడుపోవడం క్రీడా వర్గాల్లో సంచలనంగా మారింది. అతని గురించి అందరూ ఆరా తీయడం మొదలు పెట్టారు పెట్టారు. ఐపీఎల్ 2025 సీజన్ లో డెబ్యూ చేసేందుకు సిద్ధమయ్యాడు. 13 ఏళ్ళ వయసులో వైభవ్ సూర్యవంశీ 2011 లో ఇండియా వరల్డ్ కప్ గెలిచినప్పుడు కేవలం ఆరు రోజుల పిల్లోడు కావడం విశేషం. అప్పుడు భారత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో భారత్ వరల్డ్ కప్ గెలుచుకోవడంతో 28 ఏళ్ళ నిరీక్షణకు తెర పడింది. అప్పుడు ధోనీ వయసు 30 సంవత్సరాలు కాగా.. సూర్యవంశీ వయసు కేవలం 6 రోజులు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూర్య వంశీ ధోనీతో ఐపీఎల్ ఆడుతుండడం విశేషం. ఈ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ ధోనీ, వైభవ్ మధ్య 30 సంవత్సరాలు గ్యాప్ ఉంది. ప్రస్తుతం ధోనీ వయసు 43 సంవత్సరాలు కాగా.. వైభవ్ వయసు 13 సంవత్సరాలు. మరో మూడు నెలల్లో జరగనున్న ఐపీఎల్ 2025 సీజన్ లో ధోనీ అతి పెద్ద వయస్కుడిగా చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగుతున్నాడు. మరోవైపు వైభవ్ సూర్యవంశీ అతి పిన్న వయస్కుడిగా రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడబోతున్నాడు. ఐపీఎల్ (2025) టోర్నీ మార్చి 22న ప్రారంభమై మే 25న ముగియనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. ఇందులో 12 డబుల్-హెడర్ మ్యాచ్‌లు. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌ద , రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ఈడెన్‌గార్డెన్స్ వేదిక.

### ఎవరీ వైభవ్ సూర్యవంశీ..?

సూర్యవంశీ స్వస్థలం.. బీహార్‌లోని తాజ్‌పూర్ గ్రామం. ఇది సమస్తిపూర్ నుండి 17 కిలోమీటర్ల దూరంలో ఉంది. తండ్రి పేరు.. సంజీవ్ సూర్యవంశీ. 2011, మార్చి 27న జన్మించిన ఈ బుడతడు.. నాలుగేళ్ళ వయస్సులో మొదటిసారి బ్యాట్ పట్టాడు. క్రికెట్ పట్ల అతని మక్కువను చూసి ఆశ్చర్యపోయిన తండ్రి సంజీవ్.. కుమారుడి కోసం సొంత ఆట స్థలాన్ని నిర్మించారు. అక్కడే అతనికి రోజంతా గడిచిపోయేది. ఇరుగుపొరుగు వారితో కలిసి అక్కడ ప్రాక్టీస్ చేసేవాడు. వైభవ్‌కు ఎనిమిదేళ్ళు వచ్చేసరికి తండ్రి అతన్ని సమస్తిపూర్‌లోని ఓ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. అక్కడ రెండున్నరేళ్ల శిక్షణ అనంతరం పదేళ్ల ప్రాయానికి అండర్- 16 క్రికెట్‌లోకి ప్రవేశించాడు. పదేళ్ల వయస్సులోనే వైభవ్.. బీహార్ అంతటా వివిధ స్థానిక టోర్నమెంట్లలో ఆడుతూ ఔరా అనిపించాడు. హేమన్ ట్రోఫీ, అంతర్-జిల్లా టోర్నమెంట్లలో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 8 మ్యాచ్‌లలో దాదాపు 800 పరుగులు చేశాడు. అదే ఫామ్‌ను వినూ మన్కడ్ ట్రోఫీలోన్యూ కొనసాగించాడు. 5 మ్యాచ్‌ల్లో 400కు పైగా పరుగులు చేశాడు. ఇక్కడే అతని దిశ తిరిగింది. బీహార్ బోర్డు దృష్టిలో పడ్డాడు.

# రూల్స్ మార్చేదే లేదంటున్న బీసీసీఐ.. కపిల్, కోహ్లీ చెప్పినా వినలేదుగా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ సిరీస్ లో భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఈ ఘోర ఓటమితో బీసీసీఐ ఆటగాళ్లపై కఠిన రూల్స్ విధించింది. వరుసగా టెస్టుల్లో ఓడుతున్నా.. పరుగులు చేయడంలో విఫలమవుతున్నా భారత క్రికెటర్లలో ఎటువంటి నిరుత్సాహం కనిపించలేదు. ఆహ్ పోతే పోయిందిలే అన్నట్టు పెళ్లాం, పిల్లలతో కలిసి సిడ్నీ, బ్రిస్బేన్ నగర వీధుల్లో ఎంజాయ్ చేశారు. ఇటువంటి వాటిపై పదే పదే విమర్శలు వస్తుండటంతో బీసీసీఐ అప్రమత్తం అయ్యింది. 45 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం జరిగే విదేశీ పర్యటనలో ఆటగాళ్ల కుటుంబ సభ్యులు ఆటగాళ్లతో రెండు వారాల కంటే ఎక్కువ ప్రయాణించడానికి అనుమతించబడరు. బీసీసీఐ విధించిన ఈ రూల్ తో ఆటగాళ్లు సంతోషంగా లేరు. విరాట్ కోహ్లీతో సహా చాలా అంది ఆటగాళ్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బీసీసీఐ ఈ రూల్ తొలిసారి విధించగా ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు కుటుంబ సభ్యుల విషయంలో బీసీసీఐ బ్యాలెన్సింగ్ విధానం ఆలోచించాలని కోరాడు. అయితే ఎవరు ఎన్ని చెప్పినా ఏమనుకున్నా బీసీసీఐ మాత్రం తమ వైఖరిని మార్చుకోలేదు. ప్రస్తుతానికి కుటుంబ విధానంలో విధించిన పరిమితులపై ఎటువంటి మార్పులు ఉండవని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఆటగాళ్లు, కోచ్‌లు, మేనేజర్లు, సహాయక సిబ్బంది ప్రయోజనాల కోసం %యూా%లు రూపొందించబడ్డాయని.. కొంతమంది ఆటగాళ్లకు దీనిపై భిన్నమైన అభిప్రాయం ఉన్నప్పటికీ బీసీసీఐ ఎలాంటి మార్పుల గురించి ఆలోచించడం లేదని ఆయన తెలిపారు. ప్రస్తుత విధానం చెక్కుచెదరకుండా ఉంటుందని.. ఇది దేశానికి, మన సంస్థ బీసీసీఐకి చాలా ముఖ్యమైనదని సైకియా క్లారిటీ ఇచ్చారు. అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అమలు చేయబడిందని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా బుధవారం (మార్చి 19) క్రిక్‌బజ్‌తో అన్నారు.

# అప్పుడు విరాట్ కోహ్లీ టీమ్ మేట్..వరల్డ్ కప్ ఫైనల్ టాప్ స్కోరర్.. ఇప్పుడు ఐపీఎల్ అంపైర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ మేట్ ఐపీఎల్ 2025లో అంపైర్ గా అరంగేట్రం చేయబోతున్నాడు. 2008లో కోహ్లీ కెప్టెన్సీలో అండర్-19 వరల్డ్ కప్ ఆడిన తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్ లో తొలి సారి అంపైర్ గా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాదు అతను ఐపీఎల్‌లో రెండు సీజన్లు కూడా ఆడాడు. శ్రీవాస్తవ దేశీయ క్రికెట్‌లో రెగ్యులర్ అంపైర్‌గా కొనసాగుతున్నాడు. సర్టిఫైడ్ లెవల్-2 కోచ్‌గా కూడా ఉన్నాడు. శ్రీవాస్తవకు ఈ ఘనత దక్కినందుకు ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (%ఖూజూా%) అభినందనలు తెలిపింది. "నిజమైన ఆటగాడు ఎప్పుడూ మైదానాన్ని వదిలి వెళ్ళడు. క్రికెట్ పై ఇష్టంతో ఐపీఎల్ లో కొత్త టోపీ ధరిస్తున్నందుకు తన్మయ్ శ్రీవాస్తవకు శుభాకాంక్షలు!" అని ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సోషల్ మీడియాలు అభినందనలు తెలిపింది. 30 ఏళ్లకు ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన శ్రీవాస్తవ వెంటనే కోచింగ్, దేశీయ క్రికెట్‌లో అఫిషియేటింగ్‌గా చేరాడు.ఐపీఎల్ లో తక్కువ మ్యాచ్ లే ఆడినప్పటికీ శ్రీవాస్తవ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అదరగొట్టాడు. 90 రెడ్-బాల్ మ్యాచ్‌ల్లో 4,918 పరుగులు చేసిన అద్భుతమైన రికార్డ్ ఉంది. శ్రీవాస్తవ 2008, 2009 ఐపీఎల్ లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో మాత్రమే అతనికి బ్యాటింగ్ అవకాశం వచ్చిన అతను కేవలం ఎనిమిది పరుగులు మాత్రమే చేశాడు. శ్రీవాస్తవ అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్లో టాప్ స్కోరర్ కావడం విశేషం. అప్పటి జట్టులో విరాట్ కోహ్లీ, మనీష్ పాండే , రవీంద్ర జడేజాలు కూడా ఉన్నారు. ఫైనల్లో శ్రీవాస్తవ 74 బంతుల్లో 46 పరుగులు చేశాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాపై ఇండియా 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

కాస్మో ఇండియా ముఖచిత్రంపై అలయ ఎఫ్ వైబ్రంట్ జర్నీ



# కాక పుట్టించిన బ్యూటీ మరో బిగ్ ఆఫర్!

కోలీవుడ్ స్టార్ శింబు సోలో గా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి %-%థగ్ లైఫ్%-% లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. %-%పార్కింగ్%-% ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్ గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్షన్ డ్రా చేసింది.

ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్ గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు.ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్ కి చేరుకోవాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన %-%అల్లూరి%-% లో నటించింది. కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో కయాదు పేరు వెలుగులోకి రాలేదు. ప్రస్తుతం అనుదీప్ కేవి దర్శకత్వంలో రూపొందుతున్న %-%ఫంకీ%-% సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయింది.

మిర్నా మీనన్ అద్భుత మైన లుక్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com